మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ
గుంటూరు | బాపట్ల | ప్రకాశం
శనివారం 30 మే 2026 పేజీలు 16



# యువత బలమేంటో... నిరూపించిన లోకేషన్న...!

- అన్నీ తానై మహానాడును విజయవంతం వైపు నడిపించిన యువనేత..
- దేశం హర్షించేలా... మహిళలకు 33శాతం రిజర్వేష్ అమలు చేస్తామని ప్రకటన
- పార్టీలోని అన్ని కేడర్‌లను ఏకతాటిపైకి తెచ్చేందుకు కంకణబద్ధుడైన యువకుడు
- తాతగారి ఆశయం... తండ్రి ప్రణాళికలు అమలు చేసేందుకు నడుంభిగించిన లోకేష్...
- భావితరాలకు బంగారుబాట వేయడానికి ఆధునిక టెక్నాలజీ పరిచయం

**మనసులో మాట, అమరావతి బ్యూరో:**

ఆంధ్రప్రదేశ్ అనే పేరు వినగానే.. ప్రపంచ వ్యాప్తంగా.. దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన క్రేజ్. దానికి కారణం కూడా లేకపోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు బాటలు వేశారు. విజన్ 2020 అని నాడు చంద్రబాబు ప్రకటించిన సమయంలో ఎంతోమంది బాహాటంగా విమర్శలు చేశారు. కొంతమందైతే అప్పటి వరకూ ఆ వ్యక్తి బతికే ఉంటాడా..? అని ఎంతో హాస్యాస్పదంగా మాట్లాడిన వ్యక్తులు కూడా ఇప్పుడున్నారు. నాడు చంద్రబాబు ఇచ్చిన పిలుపును అదిమి పట్టుకున్న వారు ఆ ఫలాలను అనుభవిస్తున్నవారు ఇప్పుడు చంద్రబాబును ఆకాశాన్ని ఎత్తివేస్తున్నారు. దీనంతటికీ కారణం విజన్ 2020. ఇప్పుడా పరిస్థితులు.. రాష్ట్ర విభజన అనంతరం ఇప్పుడు నూతన రాజధాని అమరావతిలో విజన్ 2047 అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన దాని ప్రకారం... ఆ ప్రణాళికలను అత్యాధునికి టెక్నాలజీని అనుసంధానం చేసి విజన్‌ను పూర్తి చేసేందుకు టీడీపీలోని యువనేత... పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా.. రాష్ట్ర మంత్రిగా... ఆపలదో ఉన్న ప్రజలను ఆపన్న హస్తంతో ఆదుకునే స్థాయికి ఎదిగిన రాష్ట్ర విద్యాశాఖ, ఐటి మంత్రి నారా లోకేష్ పార్టీని.. రాష్ట్రాభివృద్ధిని తన

..మిగతా 2లో



# విధినిర్వహణలో బహుముఖ ప్రజ్ఞాశాలి కిరణ్ కుమార్

- సర్వీసు రూల్స్ పై అపార అనుభవం ఆయన సొంతం
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు విశ్వనాథన్


## దోష రహిత ఓటర్ల జాబితా ధ్యేయంగా సర్..

- ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితాయే కీలకం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తాం
- ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం సర్ ప్రక్రియ ప్రాథమిక ఉద్దేశం
- క్షేత్రస్థాయిలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్ల పాత్ర ముఖ్యం
- సర్ స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది నిబద్ధతతో సేవలందించాలి



# గోదావరి– పెన్నా అనుసంధానంలో మళ్ళీ చలనం..!?

- పల్నాడు కరువు నివారణ పథకంకు మళ్ళీ రెక్కలు
- ఏదేళ్ళ క్రితం ప్రాజెక్టు వ్యయం రూ6020 కోట్లు
- 2020 ఏప్రిల్‌లో జలవరులశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు
- ప్రాజెక్టు పూర్తయితే 16 నియోజకవర్గాలకు సాగు,నీరు
- 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణకు అవకాశం
- కేంద్ర జలవరుల బోర్డు పరిధిలోకి వెళ్ళిన నదుల అనుసంధానం





**మనసులో మాట, అమరావతి బ్యూరో:**

గోదావరి `పెన్నా అనుసంధాన ప్రక్రియలో మళ్ళీ చలనం మొదలైంది. ఈ మేరకు కేంద్రం రాష్ట్రంకు సూచాయగా తెలిపినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్ళడించిన నేపథ్యంలో రైతు మోములో ఆశలు చిగురించాయి. త్వరలోనే దీనికి సంబంధించిన ప్రక్రియను కేద్ర జనవనరుల బోర్డు పరిశీలనకు వచ్చే అవకాశం ఉంది. దీంతో పల్నాడు కరువు నివారణపథకంకు మళ్ళీ రెక్కలు వచ్చినట్లుగా భావిస్తున్నారు. ఏడేళ్ళ క్రితమే సుమారు రూ.6020 కోట్ల వ్యయంతో నిర్మాణ అంచనాతో ప్రాజెక్టు నార్మఆణం చేయాలని సంకల్పించారు.పథకం నిర్మాణంతో పల్నాడులోని భూములు సస్యశ్యామలం అవుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సుమబారు 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణలోకి వస్తుంది.ఈ పథకం రెండు విభాలుగా

..మిగతా 2లో

# యువత బలమేంటో... నిరూపించిన లోకేషన్న...!

(మొదటి పేజీ తరువాయి)

భుజస్కంధాలపై ఎత్తుకోవడాన్ని పలువురు సీనియర్ నేతలు అభినందిస్తున్నారు. తక్కువ మాట్లాడటం.. ఒక ప్రణాళికా బద్ధంగా చేపట్టిన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లోకేష్...ఇప్పుడు రాష్ట్రమంతటా.. హాట్ టాపిక్‌గా మారింది. గత రెండు రోజుల క్రితం ముగిసిన మహానాడు2026 వర్చువల్‌గా నిర్వహించడంలో లోకేష్ పోషించిన ప్రధాన భూమిక పూర్తి విజయాన్ని తెచ్చిపెట్టింది. దీంతో పార్టీలో జోష్ పెరిగింది. అన్నిటికంటే..రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరుతామని ప్రకటించడంతో ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు ఇక సవాల్ విసిరినట్లు అయ్యింది. మహిళా బిల్లు దశాబ్దాల కాలంగా పార్లమెంట్‌లో ఆమోదం కోసం ఎదురు చూస్తున్న వేళ.. మహానాడు వేదికగా మంత్రి లోకేష్ చేసిన ప్రకటన ఇప్పుడు ఇంతకాలం.. మహిళా బిల్లును అడ్డుకున్నజాతీయస్థాయి పార్టీకు మింగుడు పటడం లేదు.

మంత్రి నారా లోకేష్... ఈ పేరు వింటేనే.. ఇప్పుడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యువతకు కొత్త క్రేజ్. ఏదో రాజకీయ నాయకుడిగా ఊక దంపుడు ప్రసంగాలు చేయడం చేతకాని వ్యక్తి ఆయన. తను చేసే ప్రసంగాల నుండి శరీర ఆకృతి వరకూ తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన వారి నోళ్లు మూత పడేలా.. ఆయన తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకున్నారు లోకేష్. నడిచే నడకలో తండ్రి హుందాతనం.. మాట్లాడే విధానంలో సౌమ్యం.. ఆపన్నులకు సహాయం చేసే హస్తాన్ని అందించేలా తన మంచులాంటి మనసును చూపించారు. పార్టీ ఏదైనా సరే.. లోకేష్ అన్నా.. అన్న పిలుపే అయనకు ఎంతో ఇష్టమైన పిలుపు. ఆ పిలుపుతోనే పులకరించిపోయే లోకేషన్న... ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలైన చోటే... మళ్లీ పోటీ చేసి ఘన విజయం సాధించారు.

రాష్ట్రంలోని యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని.. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో పాటు... క్వాంటమ్ వ్యాలీ వైపు పరుగులు తీస్తున్న ఈ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, తన తండ్రి చంద్రబాబు ఆశయాలను కొనసాగించాన్న ముఖ్య ధ్యేయంతో పరుగులు తీస్తున్న యువనేత లోకేష్‌పై ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలజల్లు కురుస్తోంది. రాష్ట్రంలోని విద్యారంగంలో చోటుచేసుకున్న అత్యాధునిక సౌకర్యాల కల్పనతో పాటు.. విద్యార్థులకు అవసరమైన పౌష్టిక ఆహారాన్నిఅందిస్తూ... ఎస్ఎస్‌సీలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించే స్థాయికి విద్యార్థుల ఎదుగుదలకు కృషి మంత్రి లోకేష్ కృషి చేశారు. దశాబ్దాల కాలంగా ప్రభుత్వ బడులంటే.. అట్టడుగుస్థాయిలో ఉండే పాఠశాలలు అనే పేరున్న వాటిని రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించే స్థితికి తీసుకురావడంలో... లోకేష్ కృషి అభినందనీయం. ప్రశంసనీయం. అటు పార్టీలోనూ.. ఇటు ప్రజల్లోనూ ప్రత్యేక స్థాయిని సంపాదించుకున్న లోకేష్ రాజకీయ ప్రయాణం అంతా.. పట్టుపాన్పుపైనే సాగలేదన్న విషయం పార్టీలోని చాల మందికి తెలియదు. తన తండ్రికి ప్రపంచ స్థాయిలో పరిచయాలు.. పేరు ప్రఖ్యాతలు ఉన్నా..ఏనాడూ.. ఆయన కీర్తి ప్రతిష్టకు భంగం వాటిల్లేలా ప్రవర్తించకుండా...రాజకీయ వారసుడిగా ఎదగడానికి ఒన్నో ఒడుదుడుకులను ఎదుర్కొన్నారన్న విషయం లోకేష్ఏనాడూ..ఏ ఒక్కరితోనూ పంచుకోలేదు. అమ్మ చెప్పిన మాట వినడం..నాన్న చెప్పినట్లు నడుచుకోవడమే లోకేషన్నకు తెలిసిన విషయం. అంతర్జాతీయ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తి చేసినా.. ఏనాడూ ఆ అహంకారాన్ని... అహంభావాన్ని ప్రదర్శించకపోవడమే లోకేష్ఎదుగుదలకు పునాదులు వేశాయి... భావితరాల భవిష్యత్‌కు బంగారు భవితను నిర్మించతలపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయ సాధనను ముందుకు సాగడం తథ్యమని భావిద్దాం...!

**మహానాడు 2026 సరి కొత్త చరిత్ర**

తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకమైన టీడీపీ మహానాడు 2026 సరికొత్త చరిత్ర సృష్టించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ మహాసభలో నేతలు, కార్యకర్తలు ఉత్సాహం పాల్గొన్నారు. ప్రపంచంలో యుద్ధ వాతావరణం కారణంగా ఏర్పడిన సంక్షోభాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు పొదుపులో భాగంగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన ఈ మహానాడు ప్రపంచ దేశాలకు కొత్త మార్గం చూపించింది. 1875 క్లస్టర్లు, 12 దేశాల నుంచి వేలాది నాయకులు, కార్యకర్తలు వర్చువల్‌గా పాల్గొన్నారు. మొత్తం 24 లక్షల మంది వర్చువల్‌గా భాగస్వామ్యం అవ్వటం ఈ మహానాడు ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. మహానాడులో కీలక రాజకీయ తీర్మానాలు ప్రవేశపెట్టడంలో లోకేష్ పాత్ర వెలకట్టలేనిది.

మహానాడు వేదికగా 21 తీర్మానాలు ప్రవేశపెట్టారు. వీటిలో స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి భారతరత్న ఇవ్వాలని కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు అమలు చేస్తామని ప్రకటన చేసారు. ముసాయిదా తీర్మానాల పుస్తకంలో తెలుగుదేశం పార్టీ చరిత్ర, కార్యకర్తల పోరాటం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరంగా పొందుపరచారు. ఈ మహానాడులో 88 మంది కార్యకర్తలు, నాయకులు వివిధ తీర్మానాలపై ప్రసంగించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టి, విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం ఎలా అడుగులు వేస్తోందో వివరించారు. గొడ్డలి పార్టీ (వైసీపీ) అబద్ధాలు, అక్రమాలను బయటపెట్టారు. ఈ విజయం కేవలం మహానాడుతో ఆగకూడదని, ముసాయిదా తీర్మానాల్లోని ప్రతి అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. బడుగు, బలహీన వర్గాలకు ప్రజా ప్రభుత్వం ఏమి చేస్తోందో వివరించాలని, అభివృద్ధిని అడ్డుకునే గొడ్డలి పార్టీ కుట్రలను బహిర్గతం చేయాలని పిలుపునిచ్చింది. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, కార్యకర్తలే పార్టీ ఊపిరని, వారి సంక్షేమం తన బాధ్యత అని పార్టీ అధినేత స్పష్టం చేశారు. జెన్ జీ యువతకు గత ఐదేళ్లలో జగన్ పాలన రాష్ట్రాన్ని ఎలా నాశనం చేసిందో తెలియజేయాలని, మళ్లీ అలాంటి విధ్వంసం జరగకుండా చైతన్యం కల్పించాలని నిర్ణయించింది.

## గోదావరి 'పెన్నా అనుసంధానంలో మళ్ళీ చలనం..!?

(మొదటి పేజీ తరువాయి)

చేసిన ప్రభుత్వం ఒక విభాగాన్ని నవయుగ 'ఆర్‌విఆర్ సంస్థ చే□జిక్కించుకుంది.అదే విధంగా మరో టెండరును మేఘా సంస్థకైవశం చేసుకుంది.దీనికి సంబంధించి 2020 ఏప్రిల్ మాసం జలవనరుల శాఖ ప్రతేక కార్యదర్శి జీవో కూడా విడుదల చేశారు.అయితే నదుల అనుసందాన ప్రక్రియ కేంద్రం కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేసిన నేధ్యంలో గోదావరి జలాలను మళ్ళించే క్రమంలో ఇతర రాష్ట్రంతో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించింది. దీంతో బనకచర్ల,పెన్నా నదులకు సంబంధించిన వివరాలను అందజేయాలని వ్యాప్కోస్ సంస్థకు అప్పజెప్పిన విషయం విధితమే. ఈనేపధ్యంలో నదుల అనుసంధానంతో పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాలతో పాటు గా, ప్రకాశం, గుంటూరు జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల లోని సుమారు 79 గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని అంచనా వేశారు.ఆయా మండలాలలో గ్రామాలలో తాగు,సాగునీటి ఇబ్బందులు లేకుండా పోతాయి. అదే విధంగా 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరుగుతుందన్న భావనతో ప్రాజెక్టుకు అంకురార్పణ చేశారు.

ఇలా ప్రతిపాదనలు తీసుకొస్తున్న తరుణంలో తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి వాడకం విషయంలో తలెత్తున్న వివాదంతో కేంద్రం జోక్యం చేసుకుంది. బచావత్ ట్రిబ్యునల్ అని కాకుండా మొత్తం ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చింది. చుక్క నీరు వాడుకోవాలన్నా కొత్తగా ఏర్పాటు చేసిన బోర్డు అనుమతి తీసుకోవాలని కేంద్రం తేల్చి చెప్పడంతో రెండు రాష్ట్రాలకు వెలక్కాయ పడ్డట్లుగా మారింది. దీంతో ప్రాజెక్టు విషయంలో నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే వృధాగా పోతున్న గోదావరి వినియోగించుకోవాలన్న లక్ష్యంతో సుమారు 210 టిఎంసీల నీటిని నిల్వ చేయాలని వైసిపి ప్రభుత్వం భావించింది.ఇదిఇలావుండగా,ప్రాజెక్టులోని రెండ వభాగం నిర్మాణం పూర్తయితే ప్రకాశం జిల్లాలోని కనిగిరి,దర్శి నియోజకవర్గాలలో సుమారు 2 లక్షల ఎకరాలు సాగులోకి రానున్నాయి. కాగా, ప్రాజెక్టు నిర్మాణంపై అనేక అంచనాలతో తయారవుతున్న క్రమంలో కేంద్రం రెండు రాష్ట్రాలను దబ్బకొట్టిందన్న భావన వ్యక్తమవుతోంది. నాగార్జునసాగర్ రాకతో పల్నాడు పల్లెలు సస్యశ్యామలంగా మారాయి

## దోష రహిత ఓటర్ల జాబితా ధ్యేయంగా సర్..

**విజయవాడ, మే 29 (మనసులోమాట ప్రతినిధి)**

ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత కృషి జరుగుతోందని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) కార్యదర్శులు సంతోష్ కుమార్ దూబే, నవీన్ కుమార్ అన్నారు.




సర్ ప్రక్రియ సన్నద్ధత, సమీక్షా సమావేశం శుక్రవారం నగరంలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసీఐ కార్యదర్శులు సంతోష్ కుమార్ దూబే, నవీన్ కుమార్, అండర్ సెక్రటరీ శీష్ రామ్, రాష్ట్ర సీఈవో కార్యాలయ అడిషనల్ సీఈవో ఎ. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో పాటు ఎన్‌టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై ఈసీఐ సెక్రటరీలు దిశానిర్దేశం చేశారు. సర్ ప్రక్రియకు సన్నద్ధత, అధికారులు, సిబ్బందికి శిక్షణ, రాజకీయ పార్టీలతో సమావేశాలు, ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్) జనరేషన్, ప్రింటింగ్, ఈఎఫ్‌ల అందజేత, బీఎల్‌వో కిట్లు తదితరాల గురించి వివరించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఓటర్ల మ్యాపింగ్ ప్రతి విషయం గురించి తెలియజేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి జూన్ 5 నుంచి 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యకలాపాలు జరుగుతాయని.. ఆపై జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్‌వోల ద్వారా ఇంటింటి సర్వే జరుగుతుందని వివరించారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు.

ఈసీఐ సెక్రటరీ సంతోష్ కుమార్ దూబే మాట్లాడుతూ అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పారదర్శకతకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాల సహకారంతో ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే సమయంలో బీఎల్‌వోలు తమ వద్ద తగినన్ని ఫారం6, 7, 8 తదితరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం గరిష్టంగా 1200 మంది ఓటర్లకు మాత్రమే పరిమితం కావాలని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై నిబంధనల ప్రకారం హేతుబద్ధీకరణ జరగాలన్నారు.

మనసులోమాట

# భవిష్యత్ వృత్తి అవకాశాల అన్వేషణ పై అవగాహన

**రేపల్లె మే 29మనసులోమాట**



మండలంలోని బేతపూడి గ్రామంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికల కోసం "భవిష్యత్ వృత్తి అవకాశాల అన్వేషణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ ఎం. సుచిత్ర మరియు సూపర్వైజర్ శ్రీమతి జ్యోతి లక్ష్మి హాజరై బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. వారు విద్య యొక్క ప్రాముఖ్యత, ఉన్నత విద్య ద్వారా లభించే అవకాశాలు, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

బాలికలు తమ ఆసక్తులు, సామర్థ్యాలు మరియు లక్ష్యాలకు అనుగుణంగా సరైన వృత్తిని ఎంచుకోవాలని, చిన్న వయస్సు నుంచే స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమయపాలన మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం ద్వారా జీవితంలో విజయాలను సాధించవచ్చని తెలియజేశారు. అలాగే బాల్య వివాహాలు, పాఠశాల మానివేత, లింగ వివక్ష వంటి సామాజిక సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి బాలిక తన విద్యను పూర్తి చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ప్రోత్సహించారు. ప్రభుత్వం బాలికల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు మరియు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కిశోర బాలికలతో పరస్పర చర్చ నిర్వహించి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని ప్రేరణ కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో బహుముఖ ప్రజ్ఞాశాలి కిరణ్ కుమార్

**అమరావతి, మే 29 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :**



రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలు అందించిన పి. కిరణ్ కుమార్ తమ శాఖకు ఒక ఆదర్శమని డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ అన్నారు.

శుక్రవారం విజయవాడ ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు పి. కిరణ్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ... 33 ఏళ్లపాటు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖలో ఆయన పదవీ విరమణ సందర్భంగా శాఖ తరపున ఘనంగా సత్కరించారు. ఒకే సమయంలో విభిన్న విభాగాల బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేవారని ఆయన తెలిపారు. అవుట్‌డోర్ పబ్లిసిటీ, అడ్మినిస్ట్రేషన్, ఢిల్లీ విభాగాలు, ఫోటోగ్రఫీ, క్యాబినెట్ మీటింగ్ బ్రీఫింగ్స్, రిపబ్లిక్ డే శకటాల రూపకల్పనతో పాటు అసోసియేషన్ బాధ్యతలను కూడా ఆయన ఏకకాలంలో విజయవంతంగా నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. శాఖకు సంబంధించిన ప్రతి జీవో, రూల్స్ పూర్తి హిస్టరీని ఆయన వేళ్లపై ఉంచుకునేవారన్నారు. అనేక చట్టాలు, నిబంధనల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని, నిబంధనలపై ఆయనకున్న పట్టు శాఖకు ఎంతో మేలు చేసిందని కొనియాడారు. 2023 తో పోలిస్తే, ఆ తర్వాత జరిగిన అతిపెద్ద 'పార్టనర్‌షిప్ సమ్మిట్' అని, మీడియా మేనేజ్‌మెంట్, కవరేజ్ బాధ్యతలను ఎలాంటి లోపాలు లేకుండా కిరణ్ కుమార్ విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా నిలబెట్టడంలో ఈ సమ్మిట్ విజయం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశ రాజధాని వేదికగా ఎంతో ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ 'ఏటికొప్పాక' శకటం డిజైన్, ప్రదర్శన వెనుక కిరణ్ కుమార్ నిరంతర శ్రమ, సృజనాత్మకత దాగి ఉన్నాయని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీస్‌లో ఉంటూనే ఆయన నిరంతరం కొత్త విషయాలను నేర్చుకునేందుకు ఆసక్తి చూపేవారన్నారు. అందులో భాగంగానే లా, క్రిమినాలజీ వంటి మరెన్నో కోర్సులు చేస్తూ నిరంతరం తన నైపుణ్యాలను అప్‌స్కిల్లింగ్ చేసుకున్నారని డైరెక్టర్ గుర్తుచేశారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కుటుంబం కంటే పనికే మొదటి ప్రాధాన్యత ఇచ్చి, శాఖ ఉన్నతి కోసం ఆయన నిరంతరం శ్రమించారన్నారు. 33 ఏళ్లపాటు ఆయన అందించిన అద్భుతమైన సేవలు శాఖ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. కిరణ్ కుమార్ లోని సినియారిటీ, సిన్సియారిటీని, మల్టీ టాస్కింగ్ నైపుణ్యాలను శాఖలోని యువ సిబ్బంది అందరూ అలవర్చుకోవాలని డైరెక్టర్ పిలుపునిచ్చారు. అధికారిక బాధ్యతల నుండి విరమణ పొందుతున్న ఆయన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ తెలియజేశారు.

పదవీ విరమణ చేస్తున్న అదనపు సంచాలకులు (ఇంచార్జి) పోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ... డెడికేషన్, డివోషన్, డిటర్మినేషన్ అనే త్రీడీ సూత్రాలతోనే తాను పనిచేశానని, పీఆర్వోలకు జర్నలిజం పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. బోధన, చట్టంపై ఆసక్తి ఉన్నా, అనుకోకుండా జర్నలిజం పూర్తి చేసి ఈ శాఖలోకి వచ్చానని.. ఇక్కడ పనిచేయడం వల్లే నలుగురు రాష్ట్రపతులు, ముగ్గురు ప్రధాన మంత్రులను కలిసే అరుదైన అవకాశం దక్కిందని గుర్తుచేసుకున్నారు. పుట్టపర్తి వేడుకలు, పుష్కరాల వంటి సమయాల్లో వివిధ ప్రణాళికలతో ట్రాఫిక్, మీడియా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు వివరించారు. వైఎస్సార్ హయాంలో కేజీ బేసిన్ కేసు కోసం తన సేవలను ప్రత్యేకంగా ఉపయోగించుకున్నారన్నారు.

విధి నిర్వహణలో నిరంతరం నిమగ్నమవ్వడం వల్ల కుటుంబానికి సమయం ఇవ్వలేకపోయానని, తండ్రిని కూడా కోల్పోవాల్సి వచ్చిందని భావోద్వేగానికి లోనయ్యారు. తన విజయాలన్నీ టీమ్ వర్క్ వల్లే సాధ్యమయ్యాయన్నారు.

శాఖలో 'పాసింగ్ క్లౌడ్' లా కాకుండా, వెళ్ళిన ప్రతిచోటా చెరగని ముద్ర వేసే 'రైనీ క్లౌడ్' లా ఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఈ వింగ్‌ను నడపడానికి అందిపుచ్చుకునేలా ఉత్తమమైన వారు శాఖలో ఉన్నారన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసినవారిలో జాయింట్ డైరెక్టర్లు ఐ. సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ కృష్ణా రెడ్డి, డాక్టర్ టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేశ్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, పి. రాజశేఖర్, డాక్టర్ కె. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, గణాంక విభాగం ఏవో పి. సుదర్శనరావు, జేఏవో ఎమ్. నాగరాజు, సీనియర్ పాత్రికేయులు, వివిధ జర్నలిస్ట్ సంఘాలు, పలువురు పబ్లిషర్స్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందనలు తెలిపారు.



## రెవెన్యూ అధికారులు పని తీరు మార్చుకోవాలి కలెక్టర్ వినోద్ కుమార్

**వేమూరు మే 29(మనసులో మాట):**

పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారం, పనితీరు పై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వేమూరు తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ శుక్రవారం చేశారు. కలెక్టర్ కొన్ని అర్జీల నెంబర్లు చెప్పి వాటి ఫైల్స్ వివరాలను రెవెన్యూ సిబ్బందిని అడిగారు. వారి దగ్గర ఎటువంటి సమాధానం లేకపోవడంతో మండల తహశీల్దార్, మండల సర్వేయర్, సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకుంటామన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలు సంపూర్ణముగా పరిష్కరించినట్లు తెలిపి డబ్బా రిజిస్ట్రేషన్ అయ్యి ఎవరు పూర్తి చేస్తారన్నది తెలిపే విధంగా వుండాళ్ళనారు. ప్రతి అర్జికి ఫైల్ ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని అర్జీలు తమ దాకా రాకుండానే పరిష్కరించాలని అన్నారు. ఇవి ఏవీ పాటించక పోయిన, రెవెన్యూ సిబ్బందిలో పనితీరు మార్చుకోకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## ఆర్ఓబి వంతెన గోడలపై పెయింటింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**బాపట్ల మే 29 మనసులో మాట:**

బాపట్ల కలెక్టరేట్ పరిధిలోని ఆర్ఓబి వంతెన గోడలపై పెయింటింగ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం, బాపట్ల నుండి పొన్నూరు వెళ్లే రహదారిలో గల ఆర్ఓబి వంతెన గోడలపై బాపట్లలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్, సముద్రతీరా సోయగాలను పెయింటింగ్ తో అందంగా రూపొందిస్తున్న చిత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించి ఆ చిత్రాలలో కొన్ని మార్పులను సూచించారు. కలెక్టరేట్ కు వెళ్లే దారిలో కలెక్టరేట్ ఆవరణ బయట నూతనంగా నిర్మించిన గోడ వద్ద చెట్లను నాటాలని,ఒక్కొక్క చెట్టుకు నాలుగు మీటర్ల దూరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులకు సూచించారు. నాటిన చెట్లను సంరక్షించుకోవాలని వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. పర్యాటకులు జీడి పప్పు పరిశోధనాలయమును సందర్శించినప్పుడు ఆ పరిసరాలన్నీ కూడా పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీడిపప్పు పరిశోధనాలయ ఎంతమాలజీ సైంటిస్ట్ డాక్టర్ జి స్రవంతి, పురపాలక సంఘ డీఈ కృష్ణారెడ్డి, పురపాలక సంఘ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట



## నాదెండ్ల ను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**నాదెండ్ల మే 29, మనసులోమాట,**

జిల్లా విద్యాశాఖ అధికారి పల్నాడు శ్రీ పి వి జి రామారావు , ఈరోజు మండల వనరుల కేంద్రం నాదెండ్లను సందర్శించారు. మండల స్థాయిలో జరుగుతున్న డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ ఎన్రోల్మెంట్, ఒకటవ తరగతి విద్యార్థుల అడ్మిషన్స్, మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థులను చేర్చుట, ట్రాన్సిషన్, మనబడి మన భవిష్యత్తు పనులు ప్రోగ్రెస్ ను పరిశీలించారు ఎంఆర్సి సిబ్బంది, సి.ఆర్.ఎం.టిలు, పిటిఐలు, ఎం.ఈ.ఓ లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావు పేట డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎస్ కె,మహబూబ్ సుభాని పాల్గొన్నారు.




## కార్మికుల పట్ల ఆర్టీసీ డిపో అధికారులు పక్షపాత వైఖరి విడనాడాలి

**రేపల్లె మే 29మనసులోమాట**

ఆర్టీసీలో కార్మికులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పట్ల డీఎంగారు స్పందించాలని 3 రోజు కొనసాగిన నిరసన* గ్యారేజ్ గేట్ వద్ద డిపోలో డీఎం గారు ఈ కాలంలో కార్మికుల పట్ల స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం నిరసిస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) సంఘంగా 3 రోజు నిరసన తెలిపారు,ఈ నిరసనలో SWF డిపో గౌరవ అధ్యక్షులు సీహెచ్. మణిలాల్,ఎన్ వి.సాగర్,జిల్లా అధ్యక్షులు ఏ.సత్యనారాయణలు మాట్లాడుతూ డిపో స్థాయిలో ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యలపై ఆర్టిసి మేనేజర్ సానుకూలంగా స్పందించకపోవటం వల్లన ఆందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడింది,స్త్రీ శక్తి వల్ల ప్రయాణికుల సంఖ్య పెరగటంతో డ్రైవర్లు కండక్టర్లు తప్పు లేకుండానే చాలా సమస్యలు ముందుకొస్తున్నాయి,బస్సుల కండిషన్ లో కోడా లోపాలు ఉన్నాయ కానీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా కె.ఎం.పి.ఎల్ పాయింట్లు రావటం లేదు,టైర్ పంచర్లు పడుతున్నాయ,టికెట్ టిమ్ములు రిపేరుకి కండక్టర్లు,డ్రైవర్లనే బాధ్యులుగా చేసి జరిమానాలు విధించడం సమంజసం కాదు, సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు,ఈ నిరసన కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రేపల్లె డిపో నాయకులు ఎస్.సురేష్నాంచారయ్య,నాగరాజు,ఆర్ యస్ రావు,శ్యామ్ బాబు,జియస్ ప్రసాద్,గాంధీ, సుబ్బారావు, శ్రీనాథ్,బసవ రాజ,సముద్రాలు,సతీష్,రత్తయ్య,చంద్రబాబు, యంవి. రావు, సిఐటియు నాయకులు కే.రమేష్,డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...





# సూర్యలంక బీచ్‌లో స్విమ్మర్లకు జీతాల కష్టాలు..!

- **యాప్‌లు పనిచేయడం లేదంటున్న అధికారులు**

**బాపట్ల మే29 (మనసులోమాట)**

పర్యాటక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సూర్యలంక బీచ్ లో పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు అందకపోవడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా బీచ్ వద్ద విధులు నిర్వహించే స్విమ్మర్లు, కార్మికులు నెలల తరబడి వేతనాల కోసం ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
"డబ్బులు ఉన్నా.. యాప్‌లు పనిచేయడం లేదు" అంటూ పంచాయతీ అధికారులు సమాధానం చెబుతున్నారని బాధితులు వాపోతున్నారు. నెలల తరబడి పనిచేసినా జీతాలు రాకపోవడంతో ఈఎంఐలు, కుటుంబ ఖర్చులు, నిత్యావసరాలు ఎలా నిర్వహించాలో అర్థం కావడం లేదని చెబుతున్నారు.
వేసవి సెలవులు, తీవ్ర ఎండల కారణంగా బీచ్‌కు భారీగా యాత్రికులు తరలివస్తున్న సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించే స్విమ్మర్లకే జీతాలు ఆపేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రమాదాల సమయంలో యాత్రికుల ప్రాణాలను కాపాడేది స్విమ్మర్లేనని, అలాంటి వారిని నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని స్థానికులు అంటున్నారు.
ఇప్పటికే బీచ్ పరిసరాల్లో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని పర్యాటకులు విమర్శిస్తున్నారు. స్విమ్మర్లు లేకుండా బీచ్ భద్రత ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు.?సూర్యలంక బీచ్‌ను "మరో గోవా"గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్న వేళ.. అక్కడ పనిచేసే సిబ్బందికి కనీస వేతనాలు సకాలంలో అందకపోవడం చర్చనీయాంశంగా మారింది.వేసవి సెలవులు, మండుతున్న ఎండలు విహారనికి పోటెత్తుతున్న యాత్రికులు ప్రమాదం జరిగితేగాని అధికారుల్లో చలనం పుట్టదేమో?ఇకనైనా ప్రమాదాలు జరుగాకముందే అధికారులు, నాయకులు స్పందించి స్విమ్మర్స్ కి జీతాలను ఇచ్చి వారిని మరల విధులలోకి తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

# సామాజిక ఎదుగుదలకు విద్య ఎంతో అవసరం

**కొల్లూరు మే 29 (మనసులో మాట):**

వ్యక్తిగత మరియు సామాజిక ఎదుగుదలకు విద్య ఎంతో అవసరం అని కొల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సునీత అన్నారు. శుక్రవారం కొల్లూరు 3 అంగన్వాడి కేంద్రంలో కిశోరి వికాస కార్యక్రమంలో భాగంగా కిశోరి బాలికలకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సునీత మాట్లాడుతూ విద్యను అభ్యసించడం ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించవచ్చు అన్నారు. ప్రజల సమస్యలపై అధికారులను ప్రశ్నించడానికి, ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి విద్య నేర్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. విద్య స్థలమైన మరియు సంతోషకరమైన జీవితానికి ఉపయోగపడుతుందన్నారు. విద్య ద్వారా ప్రతి ఒక్కరికి ఆర్థిక స్వతంత్రం వస్తుందన్నారు. పాఠశాలకు వెళ్లని వారు ఆన్లైన్ కోర్సులు మరియు వర్క్ షాపుల ద్వారా నేర్చుకునే విధంగా ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ అవకాశాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్ మానస, కిశోరి బాలికలు పాల్గొన్నారు.



# జూన్ 1వతేదీ నుండి బాపట్ల ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్

**బాపట్ల మే 29 మనసులో మాట:**

బాపట్ల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 1 వతేదీ నుండి బాపట్ల ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షులు అంకమ్మ చౌదరి తెలిపారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్లు స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మరియు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్లో



విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 50,000 ద్వితీయ బహుమతి 25,000వేల రూపాయలు అందించడంతోపాటు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ కి రూ 5000 బహుమతి అందిస్తామని తెలిపారు అదే విధంగా ప్రతి మ్యాచ్ లో మేన్ ఆఫ్ ది మ్యాచ్ కి 1000 రూపాయలతోపాటు మేమంటూ అందించడం జరుగుతుందన్నారు నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ టోర్నమెంట్ కి ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను 9908950963 నంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు ఈ టోర్నమెంట్ కి సహాయ సహకారాలు అందిస్తున్న స్పాన్సర్స్ అందరికీ బాపట్ల క్రికెట్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రోశయ్య సెక్రటరీ స్టాండ్ విమల్ కుమార్ వైస్ జాయింట్ సెక్రెటరీ నరేష్ , ట్రెజరర్ అబ్దుల్ కరీం,క్రీడాభిమానులు మంతెనశ్రీకాంత్ రాజు శ్రీనివాస్

KANCHARLA మనసులోమాట

# పట్టణంలో పర్యటించిన అర్బన్ స్పెషల్ ఆఫీసర్ సలీంబాషా

**తెనాలి మే29మనసులో మాట**

జిల్లా విద్యాశాఖాధికారి,తెనాలి అర్బన్ స్పెషల్ ఆఫీసర్ సలీం భాషా శుక్రవారం తెనాలి పుర పాలక సంఘ కార్యాలయానికి విచ్చేశారు. కార్యాలయంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ జయకర్, మున్సిపల్ ఇంజనీర్ పినప శ్రీకాంత్, తదితరులతో కలిసి మార్కెట్ ఏరియా , పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు, మున్సిపల్ మేనేజర్ జయకర్,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, ఏవో నీరజాక్ష ప్రసాద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి,



రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు మేకల లక్ష్మీనారాయణ,జయంత్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రత్తిపాటి పుల్లారావుపుట్టినరోజు వేడుకలు

**చిలకలూరిపేట మే 29 మనసులో మాట**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరీష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపవరం గ్రామంలోని తులసి వృద్ధాశ్రమం మరియు చిలకలూరిపేట పట్టణంలోని ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నెల్లూరి సదాశివరావు మాట్లాడుతూ, ప్రత్తిపాటి పుల్లారావు నిరాడంబర జీవితం గడుపుతూ పేదల పక్షపాతిగా నిలిచారని తెలిపారు. నన్నపనేని టరీష్ మాట్లాడుతూ, పేదలకు కంటి వెలుగు ప్రసాదిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజల కష్టసుఖాలనే తన ధ్యేయంగా భావించే నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు అని కొనియాడారు. టిడిపి నాయకులు కుమీర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ



సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, కుమీర్, ఆరేమల్లి, రియాజ్, పోపూరి అజయ్, అమరమణి, పెడవల్లి రామారావు, శరత్ తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్య వైశ్య సంఘం నాయకులు

మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి చేరుకున్న సంఘం నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం నాయకులు కలిసి భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "హ్యాపీ బర్త్‌డే పుల్లారావు అంటూ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగిపోయాయి. ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ--- ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు అని కొనియాడారు. చిలకలూరిపేట అభివృద్ధి, వ్యాపార వర్గాల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కృషి ప్రశంసనీయమని, రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. దేవుని ఆశీస్సులతో ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని కోరుతూ ప్రత్యేక హారతులు సమర్పించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు, అభిమానులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# బీభత్సం సృష్టించిన అకాల వర్షం

**రేపల్లె మే 29మనసులోమాట**

అకాల వర్షం రేపల్లె నియోజకవర్గాన్ని అలకలోలు సృష్టించింది గురువారం రాత్రి భయంకరమైన గాలులతో ప్రారంభమైన వర్షం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాయంత్రం 8 గంటలకు ప్రారంభమైన వర్షంతో విద్యుత్తుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది గాలుల వలన రేపల్లె పట్టణంలో 28 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి విద్యుత్ తీగలపై చెట్లు కొమ్మలు పడటంతో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది భారీ వృక్షాలు నేలకొరిగాయి పెనుమూడి నుండి రవి అనంతరం వెళ్లే ప్రధాన రహదారిలో భారీ వృక్షం నేలకొరవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది శుక్రవారం 11 గంటలకు కూడా అధికారులు భారీ వృక్షాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు రాత్రి 8 గంటల నుండి శుక్రవారం ఉదయం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీ నిఖితోడు శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పొడగాలులు వేచడంతో ప్రజలు 10 గంటల నుండి బయటకు రావడానికి ఇబ్బందులు పడ్డారు శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది



# కిషోర్ వికాసం వేసవి సెలవులు శిక్షణా కార్యక్రమాలు 2026

**నాదెండ్ల మే 29, మనసులోమాట,**

పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం నాదెండ్ల ప్రాజెక్టు గణపవరం సెక్టార్, ఈరోజు అప్పాపురం గ్రామంలో కిషోర్ వికాసములో భాగంగా, విద్య మరియు కెరీర్ మార్గదర్శకత కార్యక్రమమును ఐసి,డి,ఎస్, సూపర్వైజర్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది, వ్యక్తిగతంగా మరియు ఎదుగుదలకు విద్యా ప్రాముఖ్యమైనది, విద్య స్థిరమైన సంతోషమైన జీవితానికి దోహదపడుతుంది, బడి మానివెతను, డ్రాప్ అవుట్ లేకపోవుటను తగ్గించుటకును, కిషోర్ బాలికల, బాలుర కు విద్య ఎంతో అవసరమని తెలియజేయడమైనది, ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ పి, శివ పార్వతి మరియు కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొనైనది.



# లింగారావుపాలెం గ్రామంలో కిషోరి వికాసం కార్యక్రమం

**యడ్లపాడు మే 29( మనసులో మాట):**

మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలో మూడు అంగన్వాడీ కేంద్రాల సమన్వయంతో కిషోరి వికాసం కార్యక్రమం జరిగింది. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ వి అరుణ మాట్లాడుతూ 12 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార బాలికల ఆరోగ్యం, భద్రత, మరియు సమగ్ర సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వాలు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ( ఐ సి డి ఎస్) ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమం అమలు చేయబడుతోందిని

ఈ కార్యక్రమం ద్వారా బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత: రుతుక్రమ నిర్వహణ, పౌష్టికాహారం మరియు శారీరక, మానసిక ఆరోగ్యం.

బాల్య వివాహాల నియంత్రణ: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని, వాటి వల్ల కలిగే నష్టాలను తెలియజేయడం.

చట్టాలపై అవగాహన: బాలల హక్కులు, రక్షణ మరియు పోక్సో చట్టం గురించి వివరించడంజరిగింది.ఆత్మరక్షణ మరియు వ్యక్తిత్వ వికాసం: కౌమారదశలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేలా, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎం ఎస్ కె కె శిరీష, ఐ టి సి, అసిస్ట సిబ్బంది మేఘన, ప్రకాష్, అంగన్వాడీ టీచర్లు టీ పున్నమ్మ, బి అనురాధ, గ్రామ పెద్దలు నంబూరి శివరామకృష్ణ, తోకల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి మృతి పట్ల బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తీవ్ర సంతాపం

**బాపట్ల మే 29 మనసులో మాట:**




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు, బాపట్ల మాజీ శాసనసభ్యులు గాదె వెంకటరెడ్డి హైదరాబాద్‌లోని వారి నివాసంలో కొద్దిసేపటి క్రితం కన్నుమూశారనే వార్త దిగ్భ్రాంతికి, విచారానికి గురిచేసిందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... గాదె వెంకటరెడ్డి సుదీర్ఘ కాలం పాటు ప్రజా జీవితంలో ఉంటూ, మంత్రిగా మరియు శాసనసభ్యుడిగా బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. వారి మరణం బాపట్ల ప్రాంతానికే కాకుండా, తెలుగు రాష్ట్రాల రాజకీయాలకూ తీరని లోటని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వారి అనుభవం, మార్గదర్శకత్వం ఎంతో స్ఫూర్తిదాయకమైనవని గుర్తుచేసుకున్నారు. గాదె వెంకటరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు,సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

# బీజేపీ ప్రతిపక్షాలను భయపెట్టడం ఎందుకు..?

- **దర్యాప్తు సంస్థలను వాడుకోవడం సరికాదు**

**రేపల్లె మే 29మనసులోమాట**



రాజకీయంగా ప్రత్యర్థులను భయపెట్టేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేయటం సిగ్గుచేటు,కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ పై ఈడీ దాడులను ఖండిస్తూ రేపల్లెలో సిపిఎం నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ కె వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ* ఈ కాలంలో 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకొని ఇడీ లాంటి స్వచ్ఛందంగా వ్యవహరించవలసిన వాటిని బీజేపీ రాజకీయ ప్రత్యర్థుల మీద ప్రయోగించడం సిగ్గుచేటు,కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈడీ అధికారులు పినరయి విజయన్ కుటుంబ సభ్యుల ఇళ్లపై దాడులు నిర్వహించడం వెనుక బీజేపీ,కాంగ్రెస్ కుమ్మక్కు స్పష్టమవుతోందన్నారు.కేరళలో అనేక సంవత్సరాల పాటు ప్రజా పరిపాలన అందించడంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగాన నిలిచింది,కానీ రాజకీయ కక్షలతో కేరళలో పది చోట్ల, బెంగళూరులో 2 చోట్ల ఏక కాలంలో సోదాలు జరిపినా ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. ప్రజా నేతగా ఎదిగిన విజయంపై గతంలో కాంగ్రెస్, బీజేపీలు నిరాధారమైన అనేక ఆరోపణలు అధికారం కోసం,రాజకీయాల కోసం ఆరోపణలు చేశారు,ఈ దాడుల ద్వారా మనీలాండరింగ్ కేసుగా మలిచేందుకు బిజెపి కుట్ర పన్నింది,గత దర్యాప్తుల్లో ఎలాంటి ఆధారాలు లభించకపోయినా మళ్లీ దాడులు చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని విమర్శించారు.గంటల తరబడి తనిఖీలు చేసిన అధికారులు చివరకు ఎలాంటి ఆధారాలు దొరకలేదని,లిఖిత పూర్వకంగా తెలిపి వెళ్లారని విమర్శించారు,కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగాన్ని కమ్యూనిస్టులు భయపడబోరన్నారు,దేశవ్యాప్తంగా ఈడీ దాడులపై పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యవాదులు నిరసనలు తెలిపారు.ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే బీజేపీ ఇటువంటి చర్యలకు పాల్పడుతోందన్నారు,రాజ్యాంగబద్ధంగా వ్యవహరించవలసిన ఇడి లాంటి వ్యవస్థలు బిజెపి తొత్తుగా మారి నిరాధారమైనటువంటి దాడులు చేస్తే ప్రజలు తిరగబడతారని అధికారం ఉంది కదా అని బిజెపి కమ్యూనిస్టులను అవినీతిపరులుగా చూపించే ప్రయత్నం చేయాలనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని నిజాయితీగా ప్రజల కోసం అనేక త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులు అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు వై.కిషోర్, కే.ఆశీర్వాదం,కే.రమేష్, సిహెచ్.ప్రకాష్,జే.ధర్మరాజు,జి.దానియేలు,ఎం. వెంకటేశ్వరావు,వి.మావో తదితరులు పాల్గొన్నారు

# హిందూ శ్మశాన వాటికకు ఆరు డస్ట్ బిన్స్ బహుకరణ

**మాచర్ల , 29 మే ( మనసులో మాట)**

స్థానిక జమ్మలమడక రహదారిలోని మహాదేవుని ఆనందనిలయం(హిందూ శ్మశాన వాటిక) కు తాళ్లపల్లి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శుక్రవారం ఆరు డస్ట్ బిన్స్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా హిందూ శ్మశాన వాటిక లో జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహాయం అందించిన తాళ్లపల్లి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కృతజ్ఞతలు తెలుపుతూ శ్మశాన వాటిక అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అంతిమ దహన సంస్కారాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, కావున అందరు సహకరించాలని కోరారు.శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చెన్నకేశవ రావు, కోశాధికారి గంగిశెట్టి రామలింగేశ్వరావు , ఉపాధ్యక్షులు ఓబులశెట్టి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారి సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు

**ఇంద్రకీలాద్రి, మే 29 (మనసులో మాట)**

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి శ్రీమతి ఎస్. సవిత, విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని దర్శించుకున్నారు.

దర్శనానికి దేవస్థానానికి విచ్చేసిన మంత్రివర్యులకు ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

తదానంతరం మంత్రివర్యులు తన కుమారుడితో కలిసి వచ్చిన ఆమె, అమ్మవారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దర్శనం అయిన అనంతరం మంత్రివర్యులకు ఆలయ మండపంలో వేద పండితులు మంత్రి కుటుంబ సభ్యులకు వేద మంత్రాలతో వేద పండితులు ఆశీర్వచనం అందించారు.

మంత్రివర్యులకు ఈ సందర్భంగా ఉప కార్య నిర్వహణ అధికారి కిశోర్ కుమార్ అమ్మవారి శేష వస్త్రం, తీర్థప్రసాదాలతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

# నగర కమిషనర్ కు కేంద్రమంత్రి పెమ్మసాని క్షమాపణ

**గుంటూరు మే 29 (మనసులో మాట)**

కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,గుంటూరు నగర కమిషనర్ మయూర్ అశోక్ కు క్షమాపణ ప్రకటించారు. ఇటీవల రాష్ట్ర తెలుగు విద్యార్థి విభాగ ఉపాధ్యక్షుడు, మున్సిపల్ కాంట్రాక్టర్ అయిన రాయపాటి అమృత రావు తన అనుచరులతో కలిసి వెళ్లి టెండర్ల విషయమై మున్సిపల్ కార్పొరేషన్ లో హల్చల్ చేశారు. ఇంజనీరింగ్ విభాగం లో సిబ్బంది పైన విరుచుకుపడ్డారు. ద్వారాల అద్దాలు పగలగొట్టారు. అనంతరం నగర కమిషనర్ ఛాంబర్ లోకి దూసుకు వెళ్ళారు.కమిషనర్ పై కేకలు వేస్తూ దౌర్జన్యానికి ఒడిగట్టారు. వారించబోయిన సిబ్బంది మీద సైతం తిరగబడ్డారు. చేసేది లేక వారు పోలీసుల సాయం తీసుకున్నారు. అయినప్పటికీ పోలీసుల ను సైతం లెక్కచేయకుండా కమిషనర్ చాంబర్లో రాయపాటి అమృత రావు,ఆయన అనుచరులు వీరంగం సాగించారు. తదానంతరం కార్పొరేషన్ మేనేజర్ బాలాజీ భాష లాలాపేట పోలీస్ స్టేషన్ లో దాడికి పాల్పడిన అమృత రావు ఆయన అనుచరులపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని పాల్గొన్నారు. ఇటీవలతన పార్టీకి చెందిన తెలుగుదేశం యువ నేత, కాంట్రాక్టర్ అమృత రావు, కమిషనర్ చాంబర్లో దౌర్జన్యానికి పాల్పడడం పట్ల విచారం ఆవేదన వ్యక్తం చేశారు.తన పార్టీ వ్యక్తిగా ఆయన తరుపున తాను నైతిక బాధ్యత వహిస్తూ నగర కమిషనర్ కు క్షమాపణ ప్రకటించారు.ప్రస్తుత కాలంలో నిజాయితీపరులైన అధికారులు కొందరు మాత్రమే ఉన్నారన్నారు. అయితే అటువంటి వారిలో నగర కమిషనర్ కూడా ఒకరన్నారు. అటువంటి కమిషనర్ పై ఎవరు,ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడిన,సహించేది లేదన్నారు. చట్టం తన పని తాను చేసుకొని పోతుంది అన్నారు. తమ తెలుగుదేశం మాత్రమే కాకుండా బిజెపి జనసేన లో ఎవరైనా నాయకులు సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. అంతేతప్ప అధికారులపై దౌర్జన్యాలకు పాల్పడడం సరికాదని పెమ్మసాని శసూచాయిగా హెచ్చరించారు.పెమ్మసాని వ్యాఖ్యల పట్ల తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీ శ్రేణులు,ఇటు ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. తన పార్టీకి చెందిన వ్యక్తి చేసిన తప్పుకు కేంద్ర మంత్రి క్షమాపణ చెప్పడం అరుదైన విశేషం అని పేర్కొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఐక్యజం.. సంచలన తెలుగు దిన పత్రిక





# ఇంద్రకీలాద్రిపై నగదు రహిత సేవలకు ప్రాధాన్యత

- **వాట్సాప్ ద్వారా దర్శనం, ప్రసాదం టిక్కెట్లు**
- **కార్యనిర్వహణ అధికారి వి.కె. శీనా నాయక్***

**ఇంద్రకీలాద్రి మే 29 (మనసులో మాట)**

ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ దేవి దర్శనానికి విచ్చేసే భక్తులకు క్యూలైన్లలో వేచి ఉండే శ్రమను తగ్గించి, మరింత పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందించేందుకు రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం దేవస్థానం సరికొత్త డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిందని భక్తులకు "పూర్తి నగదు రహిత సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ పేర్కొన్నారు. ఈ విషయమై శుక్రవారం మధ్యాహ్నం ఆయన దేవస్థాన ఇంజినీరింగ్, ఐటీ కౌంటర్స్ మరియు సెక్యూరిటీ విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి,అనంతరం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా వాట్సాప్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసి దర్శనంకు వెళుతున్న భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకున్నారు.

**వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా టిక్కెట్లు:**

భక్తులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా చాలా సులభంగా సేవలు పొందేలా వాట్సాప్ విధానాన్ని తీసుకువస్తున్నారు. దీని ద్వారా భక్తులు ఇంద్రకీలాద్రి కొండపైకి రాకముందే లేదా కొండపై ఉన్నప్పుడు తమ వాట్సాప్ ద్వారానే

దర్శనం టిక్కెట్లు

వివిధ సేవా టిక్కెట్లు

లడ్డూ ప్రసాదం టిక్కెట్లు

కేశఖండన టిక్కెట్లు

మొదలైన వాటిని డిజిటల్ పేమెంట్స్ ద్వారా కొనుగోలు చేసి, ఎలాంటి ఇబ్బంది లేకుండా సంతృప్తికరంగా అమ్మవారిని దర్శించుకోవచ్చని తెలిపారు.

యుద్ధప్రాతిపదికన 'హెల్ప్ డెస్క్‌లు': ఆన్‌లైన్ మరియు వాట్సాప్ సేవలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు, డిజిటల్ టిక్కెట్లు బుక్ చేసుకోవడంలో సహాయపడేందుకు శ్రీ కనకదుర్గ నగర్ మరియు ఘాట్ రోడ్డు 'ఓం' టర్నింగ్ వద్ద యుద్ధప్రాతిపదికన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ఈవో ఆదేశించారు.

సాంకేతిక ఏర్పాట్లు సిబ్బంది కేటాయింపు: ఈ హెల్ప్ డెస్క్‌ల వద్ద హైస్పీడ్ ఇంటర్నెట్, క్యూఆర్ కోడ్ స్టాండ్‌లు, అవసరమైన కంప్యూటర్ సిస్టమ్స్ వంటి సాంకేతిక ఏర్పాట్లను పూర్తి చేయాలని ఐటీ విభాగాన్ని ఆదేశించారు.

భక్తులకు మర్యాదపూర్వకంగా సేవలు అందించేందుకు షిఫ్టుల వారీగా తగినంత మంది సిబ్బందిని ఇక్కడ విధుల్లో కేటాయించాలన్నారు.

ఈ క్షేత్రస్థాయి పరిశీలన మరియు సమీక్షా కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీమతి ఎల్. రమాదేవి, ఐటీ విభాగం నిపుణులు, కౌంటర్ల సూపరింటెండెంట్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రత, మొబైల్ వాడకంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- **గంజాయి మహమ్మారికి యువత దూరంగా ఉండాలి.. మోసపోతే '1930'కి పిలవండి**
- **టూ టౌన్ పోలీసులు సీఐ ప్రభాకర్,ఎస్ఐ యాష్ణ**




**నరసరావుపేట మే 29 (మనసులో మాట)::**

పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు నరసరావుపేట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీసీ కాలనీలో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టూ టౌన్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో, ఎస్ఐ యాష్ణ మరియు పోలీస్ సిబ్బంది ఈ సదస్సును చేపట్టారు. సమాజంలో పెరుగుతున్న నేరాలు, యువత బాట తప్పుతున్న అంశాలపై ప్రజలకు ముఖ్యంగా తల్లిదండ్రులకు ఈ సందర్భంగా పోలీసులు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధం, సైబర్ నేరాలు, మరియు గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించారు. గంజాయి వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని కాలనీల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే, ప్రస్తుత రోజుల్లో చిన్న పిల్లలు అధికంగా మొబైల్ ఫోన్లు చూడడం వల్ల వారి మానసిక, శారీరక ఆరోగ్యం దెబ్బతింటుందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారి మొబైల్ వినియోగాన్ని ఖచ్చితంగా నియంత్రించాలని, పిల్లల భద్రతపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్తూ కాలనీల్లో ఎలాంటి అనుమానాస్పద ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు సైబర్ నేరాలకు గురైతే తక్షణమే 1930 నంబర్‌కు డయల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని స్పష్టం చేశారు. ఈ చైతన్య కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం

**తాడికొండ,మే29(మనసులో మాట)**

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ చింతచెట్టు సెంటర్ వద్ద ఎర్ర సుబ్బయ్య కుమారులు,గోగినేని మురహరిరావు కుమారులు,గంగవరపు బ్రదర్స్ మరియు గ్రామ పెద్దల సహకారంతో గురువారం రాత్రి అన్నదాన కార్యక్రమం కూటమి శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుజాతికి ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చిన వ్యక్తి మన అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గోగినేని బ్రదర్స్, మైలా రాజేంద్రప్రసాద్, దనేకుల హరిబాబు,జమ్ముల గణేష్,శివ నాగు,విన్ననీరుకొండ పెద్దబ్బాయి, వనమా మణికుమార్,పెద్ది తిరుపతిరావు,ఇదా మోహన్ రెడ్డి, ఎమ్మెల అనిల్,కోలికపూడి రమేష్, షేక్ రఫీ కొణతాల,ఏసుబాబు చింతల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# గణపవరంలో ఘనంగా ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు వేడుకలు

**నాదెండ్ల మే 29, మనసులోమాట,**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరీష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపవరం గ్రామంలోని తులసి వృద్ధాశ్రమం మరియు చిలకలూరిపేట పట్టణంలోని ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

ఈ సందర్భంగా నెల్లూరి సదాశివరావు మాట్లాడుతూ, ప్రత్తిపాటి పుల్లారావు నిరాడంబర జీవితం గడుపుతూ పేదల పక్షపాతిగా నిలిచారని తెలిపారు. నన్నపనేని టరీష్ మాట్లాడుతూ, పేదలకు కంటి వెలుగు ప్రసాదిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజల కష్టసుఖాలనే తన ధ్యేయంగా భావించే నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు గారేనని కొనియాడారు. కార్యక్రమంలో కుమీర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని కొనియాడారు

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, కుమీర్, ఆరేమల్లి, రియాజ్, పోపూరి అజయ్, అమరమణి, పెదవల్లి రామారావు, శరత్ తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

- **శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య**

**చీరాల మే 29 ( మనసులో మాట)**

రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసమే కూటమి ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎవరికి ఎలాంటి అవసరం వచ్చిన ప్రజా దర్బార్లో పరిష్కరించుకోవచ్చని చెప్పారు. అలానే ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే హాజరైన ప్రజా దర్బార్ కార్యక్రమానికి మొత్తం 31 అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం 11, ఇంటి స్థలాల కావాలని 15, పింఛన్లకై 5 అర్జీలు వచ్చాయి. ఈనాటి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఇంకా ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మీంచాల సాంబశివరావు, స్థానిక తెలుగు దేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**నరసరావుపేట మే 29 (మనసులో మాట)::**

భారత ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకమైన "ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు 2026" ను ప్రకటించినట్లు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని అసాధారణ ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించి, వారిని ఘనంగా సత్కరించడమే ఈ అవార్డుల యొక్క ముఖ్య ఉద్దేశ్యం. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్యసాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు (Innovation), నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలు మొదలైన రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభను కనబరుస్తున్న భారత సంతతికి చెందిన ఆసక్తి గల బాలురు, బాలికలు ఈ ఏడాది జూలై 31వ తేదీ లోపుగా తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని సూచించారు.కేంద్రం నియమించిన కమిటీ ద్వారా దరఖాస్తులను పరిశీలించి, ఎంపిక కాబడ్డ బాలలకు ఈ అవార్డులను భారత రాష్ట్రపతి చే జనవరి నెలలో న్యూఢిల్లీ నందు ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ అవార్డులు పొందుటకు భారతీయ సంతతికి చెందిన, భారత దేశంలో నివసిస్తున్న బాలలు మరియు ఎవరికైతే 31072026 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండని వారు మాత్రమే అర్హులు. అర్హులైన బాలలు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు ఆన్‌లైన్ పోర్టల్ https://awards.gov.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు ఆఖరు తేదీ: 31072026. ఇతర పూర్తి వివరాల కొరకు పైన తెలిపిన వెబ్ సైట్ ను చూడవలసినదిగా కోరడమైనది.

# పోటీ ప్రపంచంలో పిల్లలకు మానసిక వికాశం అవసరం

- **బాసట వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు సభలో పాల్గొన్న ఆర్జెడి బి లింగేశ్వర రెడ్డి**

**యద్దలపాడు మే 29 మనసులో మాట**



బాసట(సామాజిక, సాంస్కృతిక వేదిక) ఆధ్వర్యంలో యద్దపాడు, లింగారావుపాలెంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలు ముగిశాయి లింగారావుపాలెంలోని కల్యాణ మండపంలో బాసట అధ్యక్షుడు నూతలపాటి కాళిదాసు అధ్యక్షతన ముగింపు సభ శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన అర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించటానికి పిల్లలకు చదువుతో పాటు మానసిక వికాసం ఎంతో ముఖ్యమన్నారు. పాఠ్య పుస్తకాల్లో ఉన్న అంశాలను బట్టీ పట్టడం ఒక్కటే చదువు కాదని, భావ వ్యక్తీకరణ, సాంకేతిక అంశాల్లో రాణించిన విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. చక్కని సదుపాయాలతో, ఆరోగ్యకరమైన వాతావారణంలో గత పదేళ్లగా 6 నుంచి 10 తరగతి పిల్లల విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేస్తున్న బాసట నిర్వాకులను అభినందనలు తెలిపారు. పాఠ్యాంశాల బోధన ప్రేరణ తరగతులు, మట్టి బొమ్మల తయారీ, చేతిరాత, చిత్రలేఖనం, సైన్సు ప్రదర్శనలు, ఆటపాటలు తదితర అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిలో సృజనాత్మకత, నేర్చుకునే తత్వం పెంపొందించటానికి కృషి చేస్తున్న బాసట నిర్వాహకులకు శాఖాపరంగా తాము బాసటగా ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఏదైనా అంశంలో అనుభవపూర్వకంగా నేర్చుకుంటే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం వస్తుందన్నారు. విద్యార్థులు అంతర్గత శక్తులను వెలికితీసి సృజనాత్మక పెంచటానికి బాసట నిర్వాహకులు వ్యవప్రయాల కోర్పి అంకితభావంతో పని చేస్తున్నారని. అభినందనలు తెలిపారు..మండల విద్యాశాఖ అధికారి నాగరత్నం మాట్లాడుతూ విద్య మూడో నేత్రం తో సమానమని, అన్ని దానాల్లో కెల్లా విద్యా దానం గొప్పదని, విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని 'బాసట' సేవానిరతిని కొనియాడారు బాసట అధ్యక్షుడు నూతలపాటి కాళిదాసు మాట్లాడుతూ యద్దపాడు జడ్పీ హైస్కూల్ ఫ్లస్ కోఎడ్యుకేషన్, ఐటిఐ కళాశాల, స్కిల్ దెవలప్మెంట్ కేంద్రం తదితర సదుపాయాలు కల్పించాలని, లింగారావుపాలెంలో బీసీ హాస్టల్ వసతి కల్పించాలని, విద్యాశాఖాధికారులకు కోరారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బాసట ఆధ్వర్యంలో నిర్వహించిన స్కాలర్షిప్ టెస్టుల్లో ఒకటి నుంచి ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అతిథులు, దాతల చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. ర్యాంకులు సాధించిన విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.11 వేలు, రూ.9 వేలు, మరో ఆరుగురికి రూ. వెయ్యి వంతున బహుమతులు అందుకున్నారు. విద్యా, క్రీడా పోటీల్లో గెలుపొందిన 175 విద్యార్థులకు 250 బహుమతులు అందజేశారు. స్కాలర్షిప్ టెస్టులు ఒకటి, నాలుగు, ఐదు, ర్యాంకులు సాధించిన జగ్గాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అత్యుత్తమ ప్రతిభ పురస్కారము అందజేశారు. ఈ పురస్కారంను గత సంవత్సరం లింగారావు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కైవసం చేసుకోగా, ఈ సంవత్సరం జగ్గాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించారు.కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో షేక్ మహబూబ్ సుబానీ, ప్రవాసాంధ్రుడు కట్టా వీరయ్య, కార్యదర్శి సామినేని వెంకటేశ్వర్లు (శ్రీను) కోశాధికారి కేతా రామబ్రహ్మం, నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ చెరుకూరి సృజన, హెచ్ఎం కేవీ రామిరెడ్డి, సంబూరు పూర్ణచంద్రరావు, శివరామకృష్ణయ్య, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు తెగించి.. ప్రజలకు వెలుగులు: లైన్‌మెన్ టీమ్ సాహసం

**నందిగామ మే 29 మనసులో మాట**



కరెంట్ పోతే నిమిషం ఆగం మనం దానివేనుక కథ ఈదురు గాలులకు విరిగిన స్తంభాల పునరుద్ధరణ.. రేయింబవళ్లు శ్రమించిన కంచికచర్ల మండలం లైన్‌మెన్ సిబ్బంది "వర్షం పడితే మేము బయట.. ప్రజలకు వెలుగులు నింపేందుకు" అంటున్నారు కంచికచర్ల మండల లైన్‌మెన్ సిబ్బంది. గురువారం కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు విరిగిపోయిన విద్యుత్ స్తంభాలను ప్రాణాలకు తెగించి పునరుద్ధరిస్తూ వీరు రియల్ హీరోలుగా నిలిచారు.

గురువారం సాయంత్రం కురిసిన కుండపోత వర్షానికి కీసర, గండేపల్లి, పెండ్యాల పరిసర ప్రాంతాల్లో పలు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో మూడు గ్రామాల్లో అంధకారం అలుముకుంది.

విషయం తెలుసుకున్న కీసర లైన్‌మెన్ గోపాలకృష్ణ, గండేపల్లి లైన్‌మన్ నరసింహారావు, పెండ్యాల లైన్‌మన్ గోపి, రామారావు, రవితేజ వెంటనే స్పందించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సిబ్బంది తో కలిసి ఫీల్డ్‌లోకి దిగారు. విరిగిపోయిన స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలు ఏర్పాటు చేశారు. స్తంభంపైకి ఎక్కి, తీగలు లాగుతూ లైన్ క్లియర్ చేసి, ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా శ్రమించారు. వీరి శ్రమతో శుక్రవారం మధ్యాహ్నానికల్లా మూడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడింది.

"ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉండటమే మా విధి. ఎండ, వర్షం అని చూస్తే కరెంట్ ఎలా వస్తుంది? పండుగైనా, పబ్బమైనా లైన్‌లోనే ఉంటాం" అని లైన్‌మెన్ సిబ్బంది వినమ్రంగా చెబుతున్నారు.

కరెంట్ పోతే నిమిషంలో ఫోన్ చేసే జనం.. కరెంట్ ఇచ్చే లైన్‌మన్ కష్టాన్ని మాత్రం గుర్తించరు. కానీ గోపాలకృష్ణ, నరసింహారావు, గోపి, రామారావు, రవితేజ లాంటి వారి నిస్వార్థ సేవ వల్లే మన ఇళ్లలో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ప్రాణాలకు తెగించి ప్రజా సేవ చేస్తున్న వీరి సేవలను మూడు గ్రామాల ప్రజలు కొనియాడుతున్నారు.

# ప్రత్తిపాటి పుల్లారావుకు నేని చరణ్ శుభాకాంక్షలు

**చిలకలూరిపేటమే 29(మనసులో మాట):**



మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు ను పురస్కరించుకొని నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రముఖ ప్రదాత, మండలనేని చరణ్ తేజ ఆయనకు కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్తిపాటి పుల్లారావు నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడని కొనియాడారు.

**అభివృద్ధి పథంలో చిలకలూరిపేట**

ఈ సందర్భంగా మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ, చిలకలూరిపేట నియోజకవర్గాన్ని ప్రత్తిపాటి పుల్లారావు ఎల్లప్పుడూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని. ఒక విజనరీ లీడర్‌గా నియోజకవర్గ రూపురేఖలు మార్చడంలో ఆయన పాత్ర అమోఘమని, నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం**

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే గొప్ప వ్యక్తిత్వం ప్రత్తిపాటి పుల్లారావు గారిదని చరణ్ తేజ కొనియాడారు. సామాన్యుడి కష్టాన్ని సైతం తన కష్టంగా భావించి తక్షణమే స్పందించే గుణం ఆయనకు మాత్రమే సాధ్యమని చెప్పారు.

**ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష**

నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసేందుకు, ప్రజా సమస్యలపై మరింత పట్టుదలతో పోరాడేందుకు ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని చరణ్ తేజ ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ, మరోసారి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీ పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా దర్శి విజయ్ కుమారు

**మాచర్ల. మే29 (మనసులో మాట)**



భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా దర్శి విజయ్‌కుమార్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, చేస్తున్న కృషిని గుర్తించిన అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకం పట్ల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

ఈ సందర్భంగా దర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడమే నా ప్రధాన లక్ష్యం. రాబోయే రోజుల్లో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ఎస్సీ మోర్చా తరఫున దళితుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను. పార్టీ నాకు అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తాను," అని స్పష్టం చేశారు.

# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

- అంబేద్కర్ విగ్రహం వద్దకు రా.. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సవాల్!
- గత ఐదేళ్ల వైసీపీ 'రాక్షస పాలన'పై, రెండేళ్ల కూటమి 'అభివృద్ధి'పై తేల్చుకుందాం!
- కళ్లుండి చూడలేని గుడ్డివాడిలా గోపిరెడ్డి విమర్శలు-ఎమ్మెల్యే అరవింద బాబు తీవ్ర ధ్వజం
- రాష్ట్రంలో 2029లోనూ మళ్లీ కూటమి ప్రభుత్వమే-పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ జాన్ సైదా



**నరసరావుపేట మే 29 (మనసులో మాట)::**

నరసరావుపేట నియోజకవర్గంలో గత వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలపై, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న ప్రగతిపై బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు బహిరంగ సవాల్ విసిరారు. "దమ్ము, ధైర్యం ఉంటే నరసరావుపేట నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహం సెంటర్ వద్దకు విధానపరమైన చర్చకు రావాలి" అని ఆయన స్పష్టం చేశారు.

శుక్రవారం గుంటూరు రోడ్డులోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ జాన్ సైదాతో కలిసి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలన అంతా "రాక్షస పాలన" సాగిందని, అక్రమ కేసులు, గంజాయి కేసులు పెట్టి అమాయక పల్లె ప్రజలను హింసించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలోనే నియోజకవర్గంలో రూ.100 కోట్లతో భారీగా అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అంజుమన్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.50 లక్షల ప్రైవేటు నిధులు సేకరించి వేగంగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తుచేశారు. ఈ ప్రగతిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 'కళ్లుండి చూడలేని గుడ్డివాడిలా' మారి దుర్మార్గపు ఆలోచనలతో రాజకీయ దురుద్దేశంతో పర్యటనలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల ముసుగులో అమరావతిని శిథిలావస్థకు చేర్చి, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రోడ్ల అనుసంధానంతో అమరావతి అభివృద్ధిని వేగవంతం చేశామని, పారిశ్రామికవేత్తల నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వైజాగ్‌లో గూగుల్ డేటా సెంటర్, క్వాంటం వ్యాలీ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో టెక్నాలజీ పరంగా విశాఖను అగ్రగామిగా నిలుపుతున్నామని వివరించారు. టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా మాట్లాడుతూ పల్నాడు పార్లమెంటు పరిధిలోని 76 క్లస్టర్లలో నిర్వహించిన డిజిటల్ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగా మూడవ ర్యాంకు రావడం గర్వకారణమన్నారు. ఇందుకోసం శ్రమించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ మహానాడుపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని, ఎప్పుడూ విదేశీ పర్యటనల్లో ఉండే జగన్ మోహన్ రెడ్డి.. హఠాత్తుగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కేడర్‌తో సమావేశమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీది "గొడ్డలి పాలన" అని, కులమత రాజకీయాలతో వ్యవస్థలను సర్వనాశనం చేశారని జాన్ సైదా విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని, 2029లోనూ మళ్లీ కూటమిదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. వినుకొండ, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యేలు బొల్ల బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు అరాచకవాదులుగా మారారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి, మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు కల్పిస్తూ నిరుద్యోగులకు భరోసా ఇస్తుంటే అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసీపీకి ఎక్కడిదని ప్రశ్నించారు. నిజాయితీగా ఎలా పనిచేయాలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలన
- భద్రతా ఏర్పాట్లపై పోలీసులకు కీలక ఆదేశాలు

**నరసరావుపేట మే 29 (మనసులో మాట)::**

స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎం) గోడౌన్‌ను జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ శుక్రవారం నిశితంగా తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోడౌన్‌కు వేసిన భద్రతా సీళ్లను, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గోడౌన్ లోపల భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు మరియు వీవీప్యాట్ యంత్రాల నిల్వలను, అగ్నిమాపక పరికరాల లభ్యతను తనిఖీ చేశారు. ఈ పరిశీలన అనంతరం ఆమె అక్కడి తనిఖీ రిజిస్టరులో సంతకం చేశారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ మీడియాతో మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం గోడౌన్ వద్ద అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ఈ గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, ఆ నివేదికలను ఎన్నికల సంఘానికి సమర్పిస్తున్నామని వివరించారు. గోడౌన్ వద్ద నిరంతరం కాపలా కాస్తున్న పోలీసు సిబ్బంది మరియు గార్డులు విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. భద్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA

# హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన పల్నాడు జిల్లా వాసి చిలకా నవీన్ కుమార్.



**నరసరావుపేట మే 29 (మనసులో మాట)::** గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి విక్టరీ ఆడిటోరియం ప్రాంగణంలో గిన్నిస్ 'అచీవర్స్ మీట్'ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 22 దేశాల నుండి 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు గంటపాటు కీబోర్డ్ ఆపకుండా వాయిస్తూ పోటీలలో పాల్గొన్నారు. అందులో కీబోర్డ్ వాయించుటలో ప్రతిభను చూపిన 777 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ కు ఎంపికయ్యారు.ఈ ప్రతిభావంతులకు సంగీత పాఠశాల వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి ఈ పోటీలలో గెలుపొంది ఎన్నికైన వారికి ఆయన గచ్చిబౌలి ఆడిటోరియంలో సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా నరసరావుపేట మండల,రావిపాడు గ్రామానికి చెందిన చిలకా నవీన్ కుమార్ గంట పాటు ఆపకుండా కీ బోర్డు వాయించి గెలుపొందారు.ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు స్కూల్ యాజమాన్యం, గ్రామ పెద్దలు నవీన్ కుమార్ ను అభినందించారు. తమ గ్రామానికి పేరు తెచ్చిన సందర్భంగా రావిపాడు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఎంతో శ్రద్ధతో తనకి కీబోర్డు శిక్షణ ఇచ్చిన సంగీత పాఠశాల వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి కి,సంగీత మాస్టర్లకు నవీన్ కుమార్ ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.



# కృష్ణకుమారి నివాళులర్పించిన ఆరె శ్యామల

**సత్తెనపల్లి మే 29 (మనసులో మాట)**

సత్తెనపల్లి పట్టణానికి చెందిన పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి మాతృమూర్తి కృష్ణకుమారి ఇటీవల స్వర్గస్తులైనారు.ఈ సమాచారం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలోని డా గీతా హాసంతి నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిసి వారి మాతృమూర్తి కృష్ణకుమారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సహరా మౌలాలి , లోక మాధవరావు కొనతం స్వాతి, జానీ జె ఎస్ కే, రేపూడి రవితేజ, షేక్ మొహిద్దిన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు.. అది 'దగా డీఎస్సీ'

- **డీఎస్సీ అక్రమాలపై సిబిఐ దర్యాప్తు జరపాలి**
- **లోకేష్ విద్యాశాఖ మంత్రి కాదు, సకల శాఖ మంత్రి! - డాక్టర్ గోపిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు**



**నరసరావుపేట మే 29 (మనసులో మాట)::** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెప్పుకుంటున్న మెగా డీఎస్సీ తీవ్ర అవకతవకలు, అవినీతిమయంగా మారిందని అది మెగా డీఎస్సీ కాదు, అభ్యర్థుల జీవితాలను ముంచిన 'దగా డీఎస్సీ' అని పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన శాఖను ఉద్దేశపూర్వకంగానే భ్రష్టు పట్టించారని, దీనిపై తక్షణమే సిబిఐ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ.. పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నరసరావుపేట జిల్లా కేంద్రంలోని స్థానిక గడియార స్తంభం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడు, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గుజ్జర్లపూడి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా కాకుండా 'సకల శాఖ మంత్రి'లా వ్యవహరిస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. డీఎస్సీ అవకతవకలపై కూటమి ప్రభుత్వానికి సూటిగా ఐదు ప్రశ్నలు సంధిస్తూ.. కంప్యూటర్ సెక్షన్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసే వ్యక్తికి కృష్ణా జిల్లా డీఎస్సీలో ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చింది? పేపర్ లీక్ అయిన మాట వాస్తవం కాదా? లీకేజీపై విద్యాశాఖ మంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ప్రశ్నించారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో క్లాస్4 ఉద్యోగాలకు కూడా మెరిట్ లిస్ట్ ప్రకటించామని, కానీ ఈ ప్రభుత్వం మెరిట్ లిస్ట్ విడుదల చేయకుండానే, తాము అనుకున్న వారికే నేరుగా కాల్ లెటర్లు, జాయినింగ్ లెటర్లు ఎలా ఇచ్చిందని నిలదీశారు. ఆటలాడటమే తెలియని వారికి స్పోర్ట్స్ కోటా కింద 450 ఉద్యోగాలను కేటాయించి, ఒక్కో పోస్టును రూ. 15 లక్షలకు అమ్ముకున్నది నిజం కాదా అని ప్రశ్నిస్తూ.. మెరిట్ లిస్ట్ ఇవ్వాలని స్వయంగా కోర్టు ఆదేశించినా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని, డీఎస్సీలో ఎలాంటి తప్పులు జరగకపోతే తాము అడుగుతున్న సిబిఐ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'నాడునేడు' కింద చేపట్టిన పాఠశాలల పనులను పూర్తి చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. నరసరావుపేట మున్సిపల్ హైస్కూల్లో 2000 మంది విద్యార్థులు ఉన్నా, అక్కడ పనులను ఇంతవరకు పూర్తి చేయకపోవడమే ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఫీజు (రీయింబర్స్మెంట్) బకాయిలు చెల్లించకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా, పరీక్షలు రాయనివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాయని, గత అసెంబ్లీలో రూ. 1,600 కోట్లు ఇస్తామని చెప్పి ఇప్పటికీ రూపాయి విదిల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ గారి పాలనలోని సంస్కరణల వల్లే నేడు టెన్త్ క్లాస్ ఫలితాల్లో వేలాది మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చాయని గుర్తుచేశారు. ఇదే సమయంలో ఇటీవల నిర్వహించిన 'మహానాడు' కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయిందని, వేదికలపై ఉన్న 15, 20 మంది నేతలు తప్ప ప్రజలెవరూ అందులో పాల్గొనలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందనే విషయం మహానాడు ఫ్లాప్ షో ద్వారా స్పష్టమైందని, రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు ఖాయమని, ప్రజలు మళ్లీ ఆయన్నే ముఖ్యమంత్రిని చేసుకోబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థులు, వైస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో "థాంక్యూ సీఎం సార్ థాంక్యూ లోకేష్ అన్న" నినాదాలు

- **మహిళలకు 33% రిజర్వేషన్ తీర్మానంపై మహాశక్తి మహిళల హర్షా తిరేకాలు**
- **నరసరావుపేటలో ప్రదర్శన**
- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా**



**నరసరావుపేట మే 29 (మనసులో మాట)::** డిజిటల్ మహానాడు2026 వేదికగా మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ తీర్మానించడాన్ని స్వాగతిస్తూ శుక్రవారం నరసరావుపేటలో మహాశక్తి మహిళలు, వీర మహిళలు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో స్థానిక గుంటూరు రోడ్‌లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. మహిళలు 'థాంక్యూ సీఎం సార్ థాంక్యూ లోకేష్ అన్న' అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ప్లే కార్డులు ప్రదర్శించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ డిజిటల్ మహానాడు2026లో మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని చేసిన తీర్మానానికి నరసరావుపేట నియోజకవర్గం తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. 2029 సాధారణ ఎన్నికలకు ముందే రిజర్వేషన్ స్థానాలను మహిళలకు కేటాయిస్తే వారు మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటారని, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్మానంతో మహిళలు 'ఢిల్లీ నుంచి గల్లీ వరకు' రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించేందుకు సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా మాట్లాడుతూ పార్లమెంటులో తీర్మానం కంటే ముందే మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించిన మొదటి రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఈ ప్రకటన చేయడం చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండవీడు కొండపై భక్తిశ్రద్ధలతో ప్రత్యేక జుమ్మా నవాజ్

**యడ్లపాడుమే 29 (మనసులో మాట):**



చారిత్రక కొండవీడు కొండ శుక్ర వారం ఆధ్యాత్మిక చేతనతో విరాసిల్లాయి. కొండలపై ఉన్న అత్యంత పురాతనమైన షాహీ జుమ్మా మసీదులో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక జుమ్మా నమాజ్ ఆచరించారు. ఈ అరుదైన ఆధ్యాత్మిక ఘట్టంలో పాల్గొనేందుకు అమరావతి, గుంటూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, వేములూరిపాడు, అమీనాబాద్, కొమేర పూడి, తురకపాలెం, పెదకాకాని తదితర ప్రాంతాల నుంచి ముస్లింలు, మత పెద్దలు కొండవీడు కోటకు తరలివచ్చారు. నమాజ్ అనంతరం దేశ, ప్రపంచ శాంతి కోసం ముస్లిం పెద్దలు ప్రత్యేక దువా(ప్రార్థన) చేశారు. భారతదేశంలో భిన్న సం□స్కతులు, మతాల మధ్య సౌభ్రాత్వత్వం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేశంలో ఆర్థిక అసమానతలు తొలగిపోయి, అందరికీ సమాన అవకాశాలు లభించాలని ప్రార్థించారు. మానవాళికి వెన్నుముక అయిన రైతన్నల కష్టాలు తీరాలని, ప్రకతి కరుణించి పంటలు సమద్ధిగా పండాలని వేడుకున్నారు. పండిన పంటకు మార్కెట్‌లో మంచి గిట్టుబాటు ధర దక్కాలని, అంతర్జాతీయ ఎగుమతులు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాగాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పండితులు డాక్టర్ మొహమ్మద్ ఇస్‌హాక్ నద్వీ మాట్లాడుతూ..కొండవీడు కోట పర్యాటక అభివృద్ధితో పాటు ఇక్కడి చారిత్రక షాహీ జుమ్మా మసీదును, అలాగే కొండలపై ఉన్న హజరత్ సూఫీ సయ్యద్ షా రహతుల్లా అలైహ్ దర్గాను పునరుద్ధరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించాలని ఆయన కోరారు. అనంతరం భక్తులంతా కలిసి పురాతన దర్గాను సందర్శించారు. కార్యక్రమంలో నౌ అవర్ హిస్టరీ(గుంటూరు) సంస్థ అధ్యక్షులు, మసీదు అభివద్ధి కమిటీ ప్రతినిధి సూఫీ ఇమ్రాన్, పెద్దలు మస్తాన్, అహ్మద్, అబ్దుల్ రజాక్, ఇమ్రాన్, అఫీజుల్లా, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హుల చేతిలో విద్యార్థుల భవిష్యత్తు: డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి మే 29 (మనసులో మాట)**




అర్హులైన వారికి టోకరా కొట్టి అనార్హుల చేతిలో కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టారని సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించారు. మెగా డీఎస్సీ కి బదులు దగా డీఎస్సీ కూటమి ప్రభుత్వం నిర్వహించింది అన్నారు. నరసరావుపేటలో వైసిపి జిల్లా యువత ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. కూటిమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి ఆయనకి వినతిపత్రం అందజేశారు.నాడు జగనన్న అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే 1,50,000 కు పైగా పారదర్శకంగా సచివాలయ ఉద్యోగాలను భర్తీ చేశారని గుర్తు చేశారు. నేటి కూటమి ప్రభుత్వం 16,000 పోస్టుల డీఎస్సీలో అర్హులకు అన్యాయం చేసి, భవిష్య పౌరుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికయినా కూటమి ప్రభుత్వం అర్హులైన వారికి అవకాశం కల్పించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వైసిపి జిల్లా కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు వైసిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు , వైసిపి యువతతో కలిసి డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు విద్యార్థి విభాగం పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన బాపట్ల రిషిత ఏంజిల్

**బాపట్ల మే 29 మనసులో మాట :**

హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన శుభ సందర్భముగా మే 29, 2026 న గచ్చిబౌలి, హైదరాబాద్ లో విక్టరీ ఆడిటోరియం ప్రాంగణంలో గిన్నిస్ 'అచీవర్స్ మీట్' నిర్వహించబడింది. ఫిబ్రవరి 2, 2026న హైదరాబాదులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యం జరిగినది . ఈ కార్యక్రమంలో 22 దేశాల నుండి 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు గంటపాటు కీబోర్డ్ ఆగకుండా వాయిస్తూ పాల్గొన్నారు. అందులో కీబోర్డ్ వాయించుటలో ప్రతిభను చూపిన 777 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ప్రతిభావంతులకు ఈ స్కూలు వ్యవస్థాపకులు ఆగస్టిన్ దండింగి విక్టరీ ఆడిటోరియం, గచ్చిబౌలి హైదరాబాద్ నందు స్వయంగా సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మన బాపట్ల, ప్యాడిసన్ పేట గ్రామానికి చెందిన మాసిపోగు జోషిబాబు కుమార్తె మాసిపోగు రిషిత ఏంజిల్ పాల్గొని, గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. ఈ పాప బాపట్ల హోలీక్రాస్ స్కూల్ నందు 6 వ తరగతి చదువుతున్నది.






## నాగార్జునసాగర్‌లో సరికొత్త
# అంతర్జాతీయ బౌద్ధ శోభ

- **రూ. 25 కోట్లతో శరవేగంగా 'మినీ బుద్ధవనం' పనులు!**
- **రూ. 15 కోట్లతో తుది దశకు చేరిన కాంక్రీట్ కట్టడాల నిర్మాణం**

**విజయపురిసౌత్, మే 29 (మనసులో మాట):**

ప్రపంచ ప్రసిద్ధి చెందిన బౌద్ధ చారిత్రక క్షేత్రం, పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ పరిసర ప్రాంతం మరో అద్భుత పర్యాటక ఆకర్షణకు సిద్ధమవుతోంది. పల్నాడు జిల్లా మాచర్ల మండల పరిధిలోని విజయపురిసౌత్ లో, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సరిగ్గా అభిముఖంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'మినీ బుద్ధవనం' పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి. మొత్తం రూ. 25 కోట్ల భారీ బడ్జెట్‌తో తలపెట్టిన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పుడు కీలక దశకు చేరుకున్నాయి.నిధుల విభజన పనుల పురోగతిఈ ప్రతిష్టాత్మక మినీ బుద్ధవనం ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేందుకు ప్రభుత్వం రెండు విడతలుగా నిధులను కేటాయించి పనులను పర్యవేక్షిస్తోంది.మొదటి విడత (రూ. 15 కోట్లు): ప్రాజెక్టు ప్రారంభంలో మంజూరైన ఈ నిధులతో బుద్ధవనానికి సంబంధించిన ప్రధాన సిమెంట్ కట్టడాలు, భారీ కాంక్రీట్ పిల్లర్లు, ప్లాట్‌ఫారమ్‌లు మరియు ప్రాథమిక మౌలిక వసతుల నిర్మాణాలను ఇప్పటికే దాదాపు పూర్తి చేశారు. రెండూ విడత (రూ. 10 కోట్లు): రాబోయే రోజుల్లో మిగిలిన పది కోట్ల రూపాయల వ్యయంతో ల్యాండ్‌స్కేపింగ్, బౌద్ధ శిల్పాల అమరిక, అంతర్గత రోడ్లు, లైటింగ్ మరియు పర్యాటకులకు అవసరమైన ఆధునిక వసతుల కల్పనను చేపట్టనున్నారు. ఈ పనులన్నీ అనుకున్న సమయానికి పూర్తి చేసి ప్రాజెక్టును త్వరలోనే అందుబాటులోకి తెస్తారు .కన్నుల పండుగగా ప్రాజెక్టు వీక్షణ!నాగార్జునసాగర్ డ్యామ్‌కు సరిగ్గా ముందర, ప్రకృతి ఒడిలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ బుద్ధవనాన్ని తీర్చిదిద్దుతున్నారు. వర్షాకాలంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండి, క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేసినప్పుడు పడే జలపాత దృశ్యాలు ఈ బుద్ధవనం నుండి కంటికి విందుగా కనిపించనున్నాయి. పచ్చని ప్రకృతి, జలసిరుల సవ్వడుల మధ్య ఈ ప్రాంతం సందర్శకులకు ఒక వినూత్న ఆధ్యాత్మిక, ఆహ్లాదకర అనుభూతిని పంచనుంది. అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా అంచనాలుఒకప్పుడు మహాయాన బౌద్ధ మతాచార్యుడు 'ఆచార్య నాగార్జునుడు' నివసించి, నడయాడిన పవిత్ర భూమి, ప్రాచీన 'విజయపురి' సామ్రాజ్య కేంద్రంపై ఈ మినీ బుద్ధవనం రూపుదిద్దుకోవడం ఒక చారిత్రక విశేషం. ఈ అద్భుత నేపథ్యం కారణంగా భవిష్యత్తులో దేశీయ పర్యాటకులతో పాటు ఆగ్నేయాసియా దేశాల (శ్రీలంక, టిబెట్, జపాన్, థాయిలాండ్, వియత్నాం మొదలైనవి) నుండి బౌద్ధ భిక్షువులు, అంతర్జాతీయ ఆరాధకులు భారీ సంఖ్యలో ఇక్కడికి తరలివస్తారని పర్యాటక శాఖ గట్టిగా అంచనా వేస్తోంది. దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతాయి.సాగర్ టూరిజం సర్క్యూట్‌లో సరికొత్త మకుటంఇప్పటికే నాగార్జునసాగర్ పరిసరాల్లో పర్యాటకులను ఆకర్షించే పలు అద్భుత ప్రదేశాలు ఉన్నాయి

# గిరిజన ప్రజల కోసం సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి




- ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుకు గిరిజన,సిపిఐ నాయకుల వినతి.

**నరసరావుపేట మే 29 (మనసులో మాట):**

రాష్ట్రంలో పేరుగాంచిన ప్రఖ్యాత శైవ క్షేత్రమైన కోటప్పకొండ లో గిరిజన ప్రజల కోసం సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని శుక్రవారం ఎమ్మెల్యే గ్రీవెన్స్ లో కార్యక్రమంలో భాగంగా గిరిజన, సిపిఐ నాయకులు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాశివరాత్రి, తొలి ఏకాదశి తో పాటు పలు పండుగ పర్వదినాలకు మహా అన్నదాన కార్యక్రమాలకు, ఇతర కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు సత్రానికి స్థలం కేటాయించాలన్నారు.ఆయా సామాజిక వర్గాలకు చెందిన వారికి సత్రాలకు స్థలాలు ఉన్నాయి, గిరిజన ప్రజల కోసం ఎటువంటి సత్రాలకు స్థలం కేటాయించలేదని, పండుగ పర్వదినాలలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిజన ప్రజల కోసం స్థలం కేటాయించి తమకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు,గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పల్నాడు జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, నాయకులు బి.రాంబాబు నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య,యం. రాము నాయక్, షేక్ చిన్న జాన్ సైదా, బ్రహ్మయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిప్పుల కొలిమిగా బాపట్ల..!

- ఉదయం 10 గంటలకే నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు..
- అగ్ని గుండంలా మండుతున్న ఎండలు..
- ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు..
- వడదెబ్బ భయంతో బయటకు రావడానికి జనం జంకుతున్నారు.






**బాపట్ల మే 29 (మనసులో-మాట):**

బాపట్లలో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి.భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలు దాటకముందే ప్రధాన రహదారులు వెలవెలబోతున్నాయి. అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావడానికి ప్రజలు భయపడుతున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పట్టణ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

**అగ్ని గుండంలా మారుతున్న రహదారులు**

మధ్యాహ్నం సమయానికి పట్టణంలోని ప్రధాన రహదారులు అగ్ని గుండంలా మారుతున్నాయి. వేడి గాలులు, ఉక్కపోతతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, కూలీలు ఎండ తీవ్రతతో అవస్థలు పడుతున్నారు. రోడ్లపై తిరిగే వారే లేక చాలాచోట్ల నిర్మానుష్య వాతావరణం కనిపిస్తోంది.

కనిపించని చలివేంద్రాలు

ప్రజలకు ఉపశమనం కలిగించాల్సిన మున్సిపల్ చలివేంద్రాలు పట్టణంలో ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ప్రధాన కూడళ్లలో తాగునీటి సదుపాయం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ వద్ద లేదు. మార్కెట్ ప్రాంతంలో లేదు. ప్రధాన రహదారుల వద్ద లేదు అంటూ ప్రజలు వాపోతున్నారు. బాటసారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ అందుబాటులో ఉంచాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**వృద్ధులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం**

తీవ్ర ఎండలతో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడదెబ్బ భయంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు కూడా వడదెబ్బ లక్షణాలతో వచ్చే వారి సంఖ్య పెరుగుతోందని సమాచారం.

**నీటి కోసం అలమటిస్తున్న ప్రజలు**

కొన్ని ప్రాంతాల్లో చల్లని తాగునీటి సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు చెట్ల నీడలు, దుకాణాల షెడ్ల వద్ద తలదాచుకుంటున్నారు. మధ్యాహ్నం సమయాల్లో వ్యాపార కార్యకలాపాలు కూడా మందగిస్తున్నాయి.

**బాపట్ల జిల్లాకు వాతావరణ శాఖ హెచ్చరిక**

తదుపరి 5 రోజులు జిల్లాలో 41°C నుంచి 45°C వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బాపట్ల జిల్లాలోని 20 మండలాలను 'డేంజర్' కేటగిరీలో చేర్చింది.

**'డేంజర్' కేటగిరీ మండలాలు:**

బాపట్ల, చీరాల, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, రేపల్లె, వేమూరు, భట్టిప్రోలు, నిజాంపట్నం, కర్లపాలెం, చుండూరు, చెరుకుపల్లి తదితర మండలాలు తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావంలో ఉండనున్నాయి. అదే సమయంలో జిల్లాలో వచ్చే ఐదు రోజుల్లో వర్షాలు పడే అవకాశాలు లేవని అధికారులు తెలిపారు.

**ప్రజలకు సూచనలు**

- **మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు రాకండి**
- **తరచూ మంచినీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తీసుకోండి**
- **చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి**
- **బయటకు వెళ్లేటప్పుడు టోపీ, గొడుగు ఉపయోగించాలి**
- **వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి**

**ప్రజల డిమాండ్**

- **వెంటనే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి**

ప్రధాన కూడళ్లలో తాగునీటి సదుపాయం కల్పించాలి

ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ చేయాలి వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టాలి. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# రంగారెడ్డిపాలెంలో అకాల వర్షాలకు నేలకూలిన అరటి తోట





- రైతులకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు భరోసా

**నరసరావుపేట మే 29 (మనసులో మాట):**

నరసరావుపేట మండలం రంగారెడ్డి పాలెం గ్రామంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలు, వీచిన ఈదురు గాలులకు అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం నష్టపోయిన పొలాలను స్వయంగా పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతు గాదె శివారెడ్డి సాగు చేస్తున్న మూడు ఎకరాల అరటి తోట నేలకొరిగింది. పంట చేతికొచ్చే దశలో ప్రకృతి వైపరీత్యం సంభవించడంతో రైతు తీవ్రంగా నష్టపోయారు. కౌలు రైతు అయిన శివారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు నష్టపోవడం బాధాకరం, అన్నదాతను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నష్టపోయిన రైతుకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, ప్రభుత్వం తరఫున తగిన సహాయం అందేలా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంట నష్టం అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, వ్యవసాయ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో ఈదురు గాలులకు కూలిన ధ్వజస్థంభం

**నాదెండ్ల మే 29, మనసులో-మాట:**

నాదెండ్ల మండలం, గణపవరం బొడ్రాయి సెంటర్లో గురువారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులు తీవ్ర కలకలం రేపాయి. ఈదురు భయంకరమైన గాలుల దాటికి వేణుగోపాల స్వామి గుడిలోని ధ్వజస్తంభం ఒక్కసారిగా విరిగి పక్కనే ఉన్న గోడ పైకి ఒరిగిపోయింది. ఆలయ ప్రాంగణం లోని కరెంటు తీగలు కూడా తెగి కింద పడటంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



# పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి - ఎమ్మెల్యే నక్కా



పి జి ఆర్ ఎస్ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నక్కా



ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**కొల్లూరు మే 29(మనసులో మాట):**

కొల్లూరు MPDO కార్యాలయంలో శుక్రవారం వేమూరు నియోజకవర్గ పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం అర్జీలను స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ, భూ సర్వేలు, హద్దు వివాదాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, గృహ నిర్మాణ పథకాలు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు, విద్యా, వైద్య సేవల పై అర్జీలు వచ్చాయన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖ అధికారులకు పంపించి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. అర్జీల పరిష్కారం ను నిర్ణీత గడువులోపు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ లో మొత్తం 78 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, వేమూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ యల్.ప్రభాకర్ రావు, జిల్లా అధికారులు, వేమూరు నియోజకవర్గ ఐదు మండలాల అధికారులు పాల్గొన్నారు.

# వి.వో.ఏ లు, ఈ-నారీలతో గూగుల్ మీటింగ్ సదస్సు



**పెదకాకాని, మే 29. మనసులో మాట:**

మండల కేంద్రమైన పెదకాకాని లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం "మన డబ్బులు మన లెక్కలు" కార్యక్రమానికి సంబంధించి రాష్ట్రస్థాయి సిబ్బంది వి.ఓ.ఏ లు మరియు ఈ నారీలతో గూగుల్ మీట్ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు పిడి డి.ఆర్.డి.ఏ వి. విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. “మన డబ్బులు - మన లెక్కలు” కార్యక్రమం మొదటి దశలో భాగంగా పెదకాకాని మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయటం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సంఘ సభ్యురాలు తన మొబైల్ ఫోన్‌లో సంఘానికి సంబంధించిన లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు స్వయంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. చదవడం రాని సభ్యులు కూడా మొబైల్ యాప్‌లో స్పీకర్ ఆప్షన్‌ను ఉపయోగించి వివరాలను తెలుసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల ఆర్థిక పారదర్శకతను పెంపొందించడం తో పాటు, ప్రతి సభ్యురాలికి తమ సంఘ లావాదేవీలపై పూర్తి అవగాహన కల్పించటంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా డి. పి. ఎం ఐ. బి శివప్రసాద్ రెడ్డి , డి. పి. ఎం సి.బి.ఓ ఫైనాన్స్ కేశవ కుమార్ , పెదకాకాని మండల ఏపీఎం రాజు, సీసీ లు, వి వోల్ లు, ఎల్ సి సి సి లు మరియు ఈనారీలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు 33శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళల కోటా తేల్చండి



- **బీసీ నేత కేసన శంకరరావు డిమాండ్**

**మంగళగిరి మే 29( మనసులో మాట):**

తెలుగుదేశం పార్టీ మహానాడులో పార్లమెంటు బిల్లుతో సంబంధం లేకుండా పార్టీ పరంగా చట్టసభలలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు మొట్టమొదటిసారిగా 2029 నుండే ఏపీలో అమలు జరుపుతామన్న చారిత్రరాత్మక నిర్ణయాన్ని ప్రకటించిన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు మహిళా లోకం తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆ 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళల సబ్ కోటా సంగతి తేల్చాలంటూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. ఈరోజు స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు.ఇంకా వారు 1996 నుండి మహిళా రిజర్వేషన్ల లో బీసీ మహిళ ఉపకోటా తేల్చనందుకే కదా ఈ 30 ఏళ్ల పాటు కేంద్రపాలకులు బిల్లును ఆటకెక్కించిందన్నారు. నాటి నుండి నేటి వరకు బిసి మహిళల సబ్ కోటా కోసం గల్లి నుండి ఢిల్లీ వరకు అన్ని ఓబీసీ సంఘాలు మహిళా సంఘాలు ఉద్యమిస్తున్న సంగతి లోకేష్ కి తెలియంది కాదన్నారు. ఎట్టకేలకు 2023 లో 33 శాతం చట్టసభలలో మహిళా రిజర్వేషన్ల బిల్లు చట్టం చేశారే గాని,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా ఓబీసీ మహిళల సంగతి తేల్చలేదన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు జరపడం బీసీ సమాజానికి ఆమోదయోగ్యం కాదన్నారు. అనాదిగా అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకకు నెట్టబడ్డ బీసీ మహిళలు, అన్ని హంగులున్న ఆదిపత్య పెత్తందారీ మహిళలతో ఎన్నికలలో పోటీపడి చట్టసభలలో అడుగుపెట్టడం అసాధ్యమన్నారు. ఆనాడు యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తి హక్కు కల్పించి దేశానికి దిక్సూచి అయినట్లే, ఈనాడు తండ్రీ కొడుకులైన బాబు లోకేష్ లు చట్టసభలలో మహిళా రిజర్వేషన్లు ప్రకటించి భారత దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. మహిళల జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ మహిళలకు 33 శాతం మహిళా రిజర్వేషన్లలో 3వ వంతు అనగా 11 శాతం ఉపకోటా కేటాయించి, సంపూర్ణ మహిళా సాధికారితకు తోడ్పడాలన్నారు.ఆనాటి ఎన్టీఆర్ లా ఈనాడు బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించి చంద్రబాబు లోకేష్ లు బీసీ ఉద్యమ చరిత్ర పుటలలో శాశ్వతంగా నిలిచిపోవాలని బీసీ సమాజం ఆకాంక్షిస్తుందని శంకరరావు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర నాయకులు కోలా అశోక్, శివరాం బాబాజీ,మేకా వెంకటేశ్వరరావు,గుంటుపల్లి ఉమామహేశ్వరరావు,ఎం.పూర్ణచంద్రరావు, గుంటూరు జిల్లా నాయకులు ఆలా శివాజీ, తిరువీధుల కిరణ్, జొన్నాదుల వెంకటకృష్ణ, కె ధనుంజయ రావు, దా నా గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# ఇంటిపై పడిన తాడిచేట్టు - తప్పిన ప్రమాదం



**చీరాల రూరల్ మే 29: (మనసులో మాట):**

బాపట్ల జిల్లా చీరాల మండలం పిట్టువారి పాలెం గ్రామానికి చెందిన బుర్ల వెంకట సుబ్బయ్య గృహంపై అర్ధరాత్రి వీచిన ఈదురుగాలులు, వర్ష తీవ్రత కారణంగా తాటి చెట్టు విరిగి పడింది. చెట్టు బరువుతో రేకుల ఇల్లు దెబ్బతిని, ఇనుప రాడ్లు వంగిపోయి ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులపై పడినాయి. ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచిన కుటుంబ సభ్యులు తమపై తాటి చెట్టు పడినట్లు గుర్తించారు. అయితే పక్కనే ఉన్న ఇంటి స్థంభం అడ్డుగా నిలవడంతో చెట్టు పూర్తిగా కుటుంబ సభ్యులపై పడకపోవడంతో వారు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. రాత్రి నిద్రిస్తున్న సమయంలో తాటి చెట్టు ఇంటిపై పడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే వచ్చి తమను రక్షించారని తెలిపారు. లేదంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నివసించేందుకు సరైన ఇల్లు కూడా లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సత్తెనపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**నకరికల్లు మే 29, మనసులో మాట:** సత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు మండల కేంద్రంలో క్లస్టర్లు 8, 9, 7, 6 పరిధిలో వర్చువల్ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పరిశీలకులు ఎస్పీ సాహెబ్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ 103 జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. పార్టీ సిద్ధాంతాలు, బలోపేతంపై చర్చించారు. ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కనుమూరి బాజీ చౌదరి, నాగోతు సౌరయ్య, సాగి శ్రీనివాసరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం



- **కొబ్బరి చెట్టులో మంటలు.. స్థానికుల్లో కలకలం**


**చీరాల మే 29: (మనసులో మాట):** బాపట్ల జిల్లా చీరాలలోని నెహ్రూ కూరగాయల మార్కెట్ సమీపంలోని థామస్‌పేటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎరిచర్ల ప్రసాద్‌బాబు ఇంటి వద్ద ఉన్న కొబ్బరి చెట్టుకు విద్యుత్ వైర్లు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన తెల్లవారుజామున మూడు గంటల నుంచి మూడున్నర గంటల మధ్య జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో ఇరుగుపొరుగు వారు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

# బాపట్ల ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ జూన్ 1 నుంచి ప్రారంభం



**బాపట్ల మే29 (మనసులోమాట):** క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 1 వతేదీ నుండి బాపట్ల ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షులు అంకమ్మ చౌదరి తెలిపారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్లు స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 50,000 ద్వితీయ బహుమతి 25,000వేల రూపాయలు అందించడంతోపాటు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ కి రూ 5000 బహుమతి అందిస్తామని తెలిపారు అదే విధంగా ప్రతి మ్యాచ్ లో మేన్ ఆఫ్ ది మ్యాచ్ కి 1000 రూపాయలతోపాటు మేమంటూ అందించడం జరుగుతుందన్నారు నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ టోర్నమెంట్ కి ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లను 9908950963 నంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు ఈ టోర్నమెంట్ కి సహాయ సహకారాలు అందిస్తున్న స్పాన్సర్స్ అందరికీ బాపట్ల క్రికెట్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రోశయ్య సెక్రటరీ స్టాండ్ విమల్ కుమార్ వైస్ జాయింట్ సెక్రెటరీ నరేష్ , ట్రెజరర్ అబ్దుల్ కరీం,క్రీడాభిమానులు మంతెనశ్రీకాంత్ రాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం.. చదువుల్లో సరస్వతి భార్గవి



- **జీవి కన్స్ట్రక్షన్ అధినేత గుమ్మడి నారాయణ**

**తెనాలి మే29మనసులో మాట:** పేదరికంలో జన్మించిన చదువులో రాణించి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో దుళ్ల భార్గవి ఉత్తమ ఫలితాన్ని సాధించిందని జీవి కన్స్ట్రక్షన్ అధినేత, అన్నదాత సుఖీభవలో ప్రముఖ సభ్యులు, రోటరీ క్లబ్ వైకుంటపురం తెనాలి కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ కొనియాడారు.శుక్రవారం చేబ్రోలు మండలం వీరనాయకుని వారి పాలెం లో నివసిస్తు తెనాలిలో హోంగార్డుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న దుళ్ల వెంకటేశ్వరరావు కుమార్తె కుమారి భార్గవి పదవ తరగతి పరీక్ష లో 584మార్కులు సాధించింది .ఈ సందర్భంగా గుమ్మడి నారాయణ రావు భార్గవిని శాలువాతో సత్కరించి పదివేల రూపాయలు అందజేశారు. పేదరికం లో జన్మించినా విజ్ఞానంలో ఏమి తక్కువ కాదని నిరూపించిన మట్టిలో మాణిక్యం కుమారి భార్గవిఅని, భవిష్యత్తులో చదువు లో రాణించి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జీవి కన్స్ట్రక్షన్ అధినేత గుమ్మడి వెంకటనారాయణ కోరారు.

మనసులో మాట

# ఎరువు కార్డులపై రైతన్నలకు అవగాహన సదస్సు



**పెదకాకాని, మే 29. మనసులో మాట:** మండలం పరిధిలోని నంబూరు గ్రామంలో ఆర్.ఎస్.కె కేంద్రంలో, యూరియా, డి ఏ పి ఎరువుల వాడకంపై, ఎరువుల కార్డ్ మీద, రైతు సోదరలకు,అవగాహన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమం ఉమ్మడి గుంటూరు,వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పిడి మాట్లాడుతూ రైతులందరూ యూరియాను అవసరానికి మించి వాడకుండా శాస్త్రవేత్తలు సూచించిన విధంగానే వాడాలని తెలిపారు . అదేవిధంగా యూరియా ఎక్కువగా వాడటం వలన భూములన్ని చౌడుభారీ నిస్సారంగా అయ్యే ప్రమాదం ఉంది అని అన్నారు. యూరియాకు బదులుగా నానో ఎరువులు అయిన నానో యూరియా, డి ఏ పి ను వాడుకోవాలని తెలిపారు. అలాగే బయో ఎరువులు అయిన పి ఎస్ పి , కె ఆర్ బి ఎరువులను దుక్కిలో వాడుకోవచ్చునని తెలిపారు,ఈ కార్యక్రమంలో గుంటూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎన్. మోహన్ రావు మాట్లాడుతూ, రాబోయే ఖరీఫ్ సీజన్లో ఎరువుల పంపిణీలో రైతులకు ఎరువుల కార్డు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఎరువుల కార్డు లేనివారికి ఎరువులు ఇవ్వరు అని కావున ప్రతి రైతు సోదరులు ఎరువుల కార్డ్ తీసుకోవాలని తెలిపారు ,కాబట్టి పంట నమోదు చేయించుకున్న మరియు కౌలు కార్డులు ఉన్న రైతులందరికీ ఈ ఎరువుల కార్డు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్ లో ఎరువులకి ఎటువంటి కొరత లేదని తెలిపారు,రైతులందరూ ఎరువుల సమతుల్యత పాటించాలని తెలిపారు,భాశ్వరం ఎరువులను దుక్కిలోనే వేయాలని తెలిపారు, ఎరువుల కార్డ్ మీద యూరియా ను మూడు విడతలగా, పంటల వారీగా ప్రభుత్వం వారు నిర్ణయయించిన ప్రకారం ఇస్తామని తెలిపారు,అలానే రైతు సోదరులు అందరూ, పీఎండ్స్ కిట్స్ కానీ,పచ్చిరొట్ట ఎరువులు అయినా జనుము, జీలుగ, పిల్లి పెసలు వేసుకుని భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు. అదే విధంగా రాబోయే సీజన్లో ఎల్నినో ప్రభావం ఉంటుంది కాబట్టి తక్కువ కాల పరిమితి ఉన్న వంగడాలను పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి కే. రమణకుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు అందరూ ఫార్మర్ యాప్ ఇన్స్టాల్ చేసుకుని వ్యవసాయ సమాచారాన్ని తెలుసుకోవాలని తెలిపారు, రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని, కౌలు రైతులందరూ కౌలు కార్డులు తీసుకోవాలని తెలిపారు,తదుపరి రైతులకు ప్రకృతి సేద్యానికి సంబంధించిన పీఎండ్స్ కిట్స్, పచ్చిరొట్ట ఎరువులు పంపిణీ చేశారు.మరియు ఈ కార్యక్రమంలో నీటి సంఘం ప్రెసిడెంట్ జొన్నల మురళీకృష్ణారెడ్డి , రైతు సేవా కేంద్రల సిబ్బంది మరియు స్థానిక ఆదర్శ రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# నీటి గుంటలు, ఊబి ప్రదేశాల వద్ద అప్రమత్తంగా ఉండాలి



**గుంటూరు, మే 29(మనసులో మాట ):** నీటి గుంటలు, ఊబి ప్రదేశాల వద్ద ప్రజలు ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయి కాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు, యువత ఆట పాటలపై దృష్టి సారిస్తారని అన్నారు. ఇందులో భాగంగా ఈత వంటి కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనే అవకాశాలు ఉంటాయని చెప్పారు. గ్రామ చెరువులు, దగ్గరలో ఉన్న సరస్సులు, వాగులు, వంకలుతో సహా క్వారీ తవ్వకాలు చేపట్టిన తరువాత నీటి గుంటలుగా ఏర్పడతాయని అటువంటి ప్రదేశాల్లో లోతు ఎక్కువగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. క్వారీ గుంటల వద్ద నీటిలో దిగుటకు అనువుగా ఉండదని, లోతైన ప్రాంతాలుగా ఉండే అవకాశాలు ఉంటాయని ఇటువంటి ప్రదేశాల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన తీసుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, సెలవులు కావడంతో పిల్లల ఆటపాటపై మనస్సు లగ్నం చేస్తారని వారి కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు. లోతైన, తెలియని నీటి నిల్వ ప్రదేశాలు దిశగా వెళ్లకుండా ఒక కంట కనిపెట్టాలని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఈతకు వెళ్ళటకు ఎక్కువ ఆసక్తి చూపించే అవకాశం ఉందని చెప్పారు. పశువులను స్నానాలకు కూడా తీసుకువెళ్లడం, నీరు తాగించుటకు తీసుకువెళ్ళడం జరుగుతుందని తెలిపారు. చెరువులు, నీటి గుంటలు, కాలువలు ఇతర నీటి నిలువ ప్రదేశాలు, ఊబి ఉండే ప్రదేశాలను గుర్తించి వాటి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అటు ప్రక్కగా ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ, రెవెన్యూ శాఖలను ఆదేశించారు. అనుమతి లేని క్వారీలు పైనా దృష్టి సారించాలని ఆదేశించారు. ఎటువంటి దుర్ఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్వారీలకు అనుమతులు మంజూరు చేసినప్పుడే వాటి నిర్వహణ పట్ల స్పష్టమైన నిబంధనలు జారీ చేయాలని గనుల శాఖను ఆదేశించారు. రహదారి ప్రక్కన లేదా జనం సమూహ ప్రాంతాల్లో మరిన్ని మెరుగైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి తెలియని నీటి నిల్వ ప్రదేశాలు, లోతైన, ప్రమాదకరమైన ప్రదేశాల సమాచారం ఉంటే స్థానిక గ్రామ పంచాయతీ, రెవెన్యూ, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అకాల వర్షాలు, గాలుల సమయంలో హోర్డింగ్స్, చెట్లు క్రింద ఉండరాదు. అకాల వర్షాలు, గాలుల సమయంలో హోర్డింగ్స్, చెట్లు క్రింద ఉండరాదని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు. పిడుగుపాటు వంటి సమయంలో చెట్లు క్రింద ఉండటం మరింత ప్రమాదకరమని, విద్యుదాఘాతం సంభవించవచ్చని అన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ కు అక్షర చిత్రం




**తెనాలి మే29మనసులో మాట :** మండలం లోని పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రకళోపాధ్యాయులు ఊదిదపు వెంకట కృష్ణ, జనసేన పార్టీ కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ చిత్రం అక్షరాలతో వేసి ఆ అక్షర చిత్రాన్ని మంత్రికి అందించారు.తన తల్లిదండ్రులైన నాదెండ్ల భాస్కరరావు, లలితారావు అనే అక్షరాలతో వేసిన తన చిత్రాన్ని చూసి వెంకటకృష్ణ ని మంత్రి మనోహర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గౌరీ శంకర్, సీనియర్ క్రిమినల్ న్యాయవాది పి.వెంకట శ్రీమన్నారాయణ, ప్రముఖ ఔషధ వ్యాపారి జవ్వాజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు రోడ్లపై కూలిన చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగింపు



**తెనాలి మే29మనసులో మాట :** పట్టణం లో గురువారం రాత్రి కురిసిన వర్షం, ఈదురు గాలులకు చెంచుపేట,ఓవర్ బ్రిడ్జి పైన,రామలింగేశ్వర పేట తో పాటు పలు ప్రాంతాల్లో విరిగి పడిన చెట్లను మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు పరిశీలించారు.యుద్ధ ప్రాతిపదికన జెసిపి, వన విభాగ కార్మికులను పిలిపించి వెంటనే చెట్లకొమ్మలను నరికించి తీయించారు. చెట్లకోమ్మలను వెంటనే ట్రాక్టర్ ద్వారా తరలింపు చేశారు.వర్షాలు ఈదురుగాలులు వీస్తున్న నేపథ్యంలో శానిటేషన్ ఇంజినీరింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.పట్టణంలో ఈదురుగాలులకు ఇంకా ఎక్కడైనా చెట్లు పడి ఉంటే వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. ఈదురుగాలులకు చెత్త ,చెదారం గాలికి కాలువలలోకి కొట్టుకు వస్తుందని ఈ విషయాన్ని గమనించి మురుగునీటిపారుదల కాలువలను పరిశీలించి నీటీపారుదులకు ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. కాలువలలో చెత్త, ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలని అన్నారు.అసిస్టెంట్ ఇంజనీర్ ఆంజనేయరాజు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగామ ఇన్స్పెక్టర్ ను అభినందించిన జనసేన నేతలు



**నందిగామ మే 29 మనసులో మాట:** పట్టణ సీఐ పి. శ్రీను ని ఎన్టీఆర్ జిల్లా జనసేన నాయకులు యర్రబడి సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన నాయకులు సురేష్ మాట్లాడుతూ" శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయం. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఉండాలని జనసేన పార్టీ ఎప్పుడూ కోరుకుంటుంది. సీఐ శ్రీను నేతృత్వంలో నందిగామలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షిస్తున్నాము. ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ పోలీస్ శాఖకు సహకరిస్తుంది"అని తెలిపారు. అనంతరం సీఐ ని శాలువాతో సత్కరించి,దైవ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ప్రముఖ న్యాయవాది లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

మనసులో మాట

# భూ వివాదం కేసును విచారించిన ఎస్సీ కమిషన్ సభ్యుడు మేకల భిక్షం

**కారంపూడి, మే 29, ( పలనాడు జిల్లా ) మనసులో మాట :**





మండల కేంద్రమైన కారంపూడి లో ఒక భూ వివాదం కేసులో బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం గ్రామానికి చెందిన బొందల పాటి మనోహర్ అనువారు తన భూమిని చల్ల శ్రీను, బత్తుల ముసలయ్య అనువారాలు ఆక్రమించుకున్నారని, తన భూమిని తనకు స్వాధీనం చేయమని అడిగిన ప్రయోజనం లేక, కారంపూడి తాసిల్దారుకి, పోలీస్ శాఖ వారికి తమ ఫిర్యాదులు ఇచ్చిన స్పందన లేకపోవడంతో, తాను ఏపీ ఎస్సీ కమిషన్ను ఆశ్రయించవలసి వచ్చినదని తెలియజేశారు. బొందలపాటి మనోహర్ అను వ్యక్తి తన భూమిని కారంపూడి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని తమ పై దౌర్జన్యానికి వస్తున్నారని మా ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేసుకున్నందున ఎస్సీ కమిషన్ చైర్మన్ కె యస్ జవహర్ ఆదేశాలపై తాను శుక్రవారం కారంపూడి తాసిల్దారు వారి కార్యాలయంలో ఈ కేసు విచారణ చేపట్టామని ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల బిక్షం (దాసు) తెలియజేశారు. అయితే కేసు పూర్వపరాల్లోకి వెళితే కారంపూడి గ్రామం పరిధిలోని ఆర్ఎస్ఆర్ కి కూడా అందుబాటులో లేని సర్వే నెంబర్ 772/3 లో నాలుగు ఎకరాల 91 సెంటు భూమిని మనోహర్ తాతగారైన బొందలపాటి ఆరోరా అను మాజీ మిలిటరీ మెన్ కు ప్రభుత్వం బహుమతిగా ఇచ్చిందని, ఆ భూమిని కారంపూడి గ్రామానికి చెందిన చల్లా శ్రీను, బత్తుల ముసలయ్య, అనువార్లు ఆక్రమించారని ఫిర్యాదుదారుడు మనోహర్ చెప్తున్నాడు. అయితే ఈ భూమిని రెండు తరాలుగా మా తాతలు మా తండ్రులు వారి తర్వాత మేము ఇదే భూమిలో వ్యవసాయం చేసుకొని జీవనాధారం సాగిస్తున్నామని చల్లా శీను, బత్తుల ముసలయ్య కుటుంబీకులు చెప్తున్నారు. అయితే ఈ భూమి అంతయు కూడా ఆర్ఎస్సార్ కి పైబడి ఉన్నదని ఈ ఏరియాని రాళ్ల గుట్ట పోరంబోకు అంటారని ఇక్కడ సేద్యం చేసుకునే రైతులు చెబుతున్నారు. రెవెన్యూ రికార్డుల్లో కూడా దీని సమాచారం సరిగా లేదని చెప్తున్నారు. అయితే 1982లో తమ తాతకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పట్టా ఇచ్చారని, బొందలపాటి మనోహర్ పట్టా చూపిస్తున్నారని కారంపూడి తాసిల్దార్ ఆర్ వెంకటేశ్వర్లు నాయక్ చెప్తున్నారు. అలాగే చల్లా శీను, బత్తుల ముసలయ్య, తిరుపతయ్య కుటుంబీకులకు 2005లో భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏపీ ప్రభుత్వం డీకే పట్టాలు ఈ ముగ్గురు కుటుంబీకులకు ఇవ్వటం జరిగిందని కారంపూడి తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్ చెప్తున్నారు. అయితే బొందలపాటి ఆరోరా కు, చల్లా శ్రీను, బత్తుల ముసలయ్య, తిరుపతయ్య కుటుంబాల వారికి డీకే పట్టాల ద్వారా ఇచ్చిన భూమి సర్వే నెంబర్లు ఇప్పుడు వివాదంలో ఉన్న భూమి సర్వే నెంబరు ఒకటి కాదని, అవి వేర్వేరు నెంబర్లని ఎస్సీ కమిషన్ వారికి తాసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తెలియజేశారు. ఇదే భూమి వివాదంలో బత్తుల ముసలయ్య అను వ్యక్తి గుండెపోటుతో మరణించడం జరిగిందని, అందువలన ఇది సున్నితమైన విషయంగా మారడంతో పోలీస్ శాఖ వారితో సంప్రదిస్తూ పరిష్కారం కొరకు చూస్తున్నామని ఎస్సీ కమిషన్ వారికి తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్, కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శరత్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ వాసు లు తెలియజేశారు. ఫిర్యాదుదారుడు మనోహర్, మండల అధికారుల వినిపించిన వాదనలను పూర్తిగా వినిన, ఎస్సీ కమిషన్ వారు ఆ వివాదాస్పద భూమిని కూడా పరిశీలించిన పిమ్మట, మీరు చెప్తున్న మాటల ప్రకారం బీసీలైన చల్లా శ్రీను ,బత్తుల ముసలయ్య, తిరపతయ్యలకు డీకే పట్టాలు ఇచ్చామని చెప్తున్నారు కనుక ఆ పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాల లో ఉన్న సర్వే నెంబర్ల ప్రకారం ఆ ముగ్గురు లబ్ధిదారులకు వారి భూమిని కొలతలు వేసి హద్దు రాళ్లను బాతి, ఆ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి భూమిని వారికి చూపించి, బొందలపాటి ఆరోరాకు ఇచ్చిన సర్వే నెంబరు 772/3 లో ఉన్న నాలుగు ఎకరాల 91 సెంట్లు కొలతలు వేసి హద్దురాళ్ళను పాతి బొందలపాటి అరోరా మనవడు మనోహర్ కు అప్పగించవలసిందిగాను, అటు బీసీ వర్గీయులు కానీ ఇటు ఎస్సీ కమ్యూనిటీకి చెందిన బొందలపాటి మనోహర్ కానీ అన్యాయం జరగకుండా పోలీసువారి రక్షణ వలయంలో 15 రోజులలో ఈ సమస్యను పరిష్కరించి ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన ఆదేశాలు ఇవ్వాలని కారంపూడి తాసిల్దారు వారికి, పోలీస్ శాఖ వారికి ఎస్సీ కమిషన్ తరపున మేకల బిక్షం ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

## జనసేనపై అసత్య ప్రచారం - యూట్యూబ్ ఛానల్ పై పోలీసులకు ఫిర్యాదు



**గుంటూరు మే 29( మనసులో మాట):**

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద, పార్టీ నాయకుల మిద యూట్యూబ్ ఛానల్ లో అసభ్యకర పదజాలం తో దూషిస్తూ కార్యకర్తల మరియు పార్టీ సానుభూతిపరుల మనోభావాలను కించపరిస్తూ సమాజంలోని కొన్ని వర్గాలను పార్టీకి దూరం చేసే విధంగా వక్రీకరించి చానాల్లో విశ్లేషన్లో ప్రచారం చేస్తున్న కొంతమంది యూట్యూబ్ ఛానల్ మీద ఈరోజు అరండల పేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయటం జరిగింది. అటువంటి వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇన్స్పెక్టర్ ఆరోగ్య రాజు గారిని కోరడం జరిగింది. వారు ఇటువంటి యూట్యూబ్ ఛానల్స్ లో మరియు ప్రజల మనోభావాలను ఇబ్బంది కలగజేసే విధంగా ప్రవర్తించే వారిని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్ కుమార్, నగర కార్యదర్శి బొడ్డుపల్లి రాధాకృష్ణ, గుంటూరు నగర 51 డివిజన్ నాయకులు తిరుమలశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## "విజేతలు" నాటికకు బహుమతుల పంట

**తెనాలి మే29మనసులో మాట:**



పల్నాడు జిల్లా సాతులూరులో ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు 5రోజులుపాటు జరిగిన NTR కళా పరిషత్ సాంఘిక నాటికల పోటీలలో తెనాలి ప్రాంతానికి చెందిన కుమారి ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య రచనలో, అద్దేపల్లి లక్ష్మణ శాస్త్రి దర్శకత్వంలో అద్దేపల్లి ఆరాధ్యుల ఆర్ట్స్ "విజేతలు" సాంఘిక నాటిక నాలుగు బహుమతులు గెల్చుకున్నారు. ఉత్తమ బాలనటి గా చిరంజీవి ఊహశ్రీ, ఉత్తమ ఆహార్యం పి. శేషగిరి,ఉత్తమ నటన జ్యూరి అవార్డును కుమారి సాత్విక, ఉత్తమ జ్యూరి ప్రదర్శనను విజేతలు నాటిక గెలుపొందింది. మొదటి ప్రదర్శనలోనే నాలుగు బహుమతులను గెలచుకోవడం పట్ల రచయిత ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య,కళా కారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ శెట్టి, జానీ బాషా, పిట్టు వెంకట కోటేశ్వరరావు, దేవిశెట్టి కోటేశ్వరరావు, హార్మోనిస్ట్ యోహాను, పల్లపాటి ఫ్రాన్సిస్, పౌరాణిక నటుడు పరిశుద్ధరావు తదితరులు విజేతలను అభినందించారు.

## శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమం

**చీరాల రూరల్ మే 29, (మనసులో మాట):**



చీరాల మండలంలోని రోశయ్య కాలనీ లోనీ ప్రజలకి శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమం. బాపట్ల జిల్లాలోని IPS బి ఉమామహేశ్వర్ గారి ఆదేశాల మేరకు చీరాల సబ్ డివిజన్ DSP మెయిన్ గారి ఆధ్వర్యంలో శక్తి టీమ్ సభ్యురాలు సిహెచ్ సునీత చీరాల టూటౌన్ పరిధిలోని రోశయ్య కాలనీలోని ప్రజలకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తూ ఆ యాప్ ని ప్రతి ఒక్కరి సెల్ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని అలాగే ఆపద సమయంలో ఆ శక్తి యాప్ ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. చిన్న పిల్లలు ఉన్నట్లయితే సెల్ఫోన్ చూడకూడదని చూస్తున్నట్లయితే వారు ఫోన్లో ఏం చూస్తున్నారో తెలుసుకోవాలని అలాగే సైబర్ క్రైమ్స్ గురించి దొంగతనాల గురించి తెలియపరిచినారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రజలందరికీ శక్తి టీం కృతజ్ఞతలు తెలియజేసినారు.